


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 12-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక :261 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పశ్చిమలో అత్యధిక సీట్లు గెలుస్తాం

### వైవీ సుబ్బారెడ్డి



కొవ్వూరు : పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే ఆలోచన ఏపీ సీఎం చంద్రబాబుకు లేదని వైఎస్సార్‌సీపీ నేత వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు.

వార్త 2లో..

# 2019 నాటికి 'వర'మిస్తాం



- డయాఫ్రంవాల్ పైలాన్ ఆవిష్కరణ
- నదుల అనుసంధానంతో భూగర్భజలాల పెంపు
- నదుల అనుసంధానంతో రాష్ట్రంలో జలకళ
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

పోలవరం: 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన డయాఫ్రంవాల్ పూర్తయిన సందర్భంగా చంద్రబాబు సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించారు. నిర్మాణంలో పాలుపంచుకుంటున్న కార్మికులు, ఇంజినీర్లు, గుత్తేదారులను అభినందించారు.

అనంతరం స్పిల్ ఛానల్ వద్ద 13 జిల్లాల రైతులతో నిర్వహించిన

వార్త 2లో..

## అతిరాస కులానికి కార్పొరేషన్ చేస్తాం



వార్త 8లో..




## నిధుల దుర్వినియోంగపై దర్యాప్తు జరపరా?

### మీ అవినీతిపై విచారణ జరిపించే దమ్ముందా?

### కేంద్రం నిధులిస్తుంటే పథకాలకు మీ పేరు పెట్టుకుంటున్నారు

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ అవినీతి వ్యవహారాలు, కేంద్రం ఇస్తోన్న నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించే దమ్ము ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ సవాల్ విసిరారు. సోమవారం విజయవాడ అలంకార్ సెంటర్లో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కన్నా... తెదేపా ప్రభుత్వం తీరుపై విరుచుకుపడ్డారు.

అన్నం పెట్టిన వారికి సున్నం పెట్టడం చంద్రబాబుకే చెల్లిందని విమర్శించారు. మొదట్లో కాంగ్రెస్ పార్టీని, ఆ తర్వాత ఎన్టీఆర్‌ని, ఇప్పుడు నరేంద్ర మోడీని చంద్రబాబు మోసం చేశారని దుయ్యబట్టారు. చంద్రన్న బీమాకు కేంద్రం నిధులిస్తుంటే ముఖ్యమంత్రి తన పేరు పెట్టుకున్నారని,

వార్త 2లో..












## ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఫిర్యాదు చేస్తా

మెంటాడ : తెలుగుదేశం ప్రభుత్వం ఇటీవల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు చేపట్టిన నవనిర్మాణ దీక్ష శిబిరానికి ఇప్పలవలస ఎంపిటిసి చింత కాశీనాయుడు ప్రోటోకాల్ పాటించకుండా సభా కార్యక్రమాలు నిర్వహించారని, సభా హక్కులను ఉల్లంగించారని ఎంపిటిసి ఆరోపించారు. మండల కేంద్రమైన మెంటాడలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కాశీనాయుడు మాట్లాడుతూ తను ప్రాతినిద్యం వహిస్తున్న ఇప్పలవలస గ్రామంలో నవనిర్మాణ దీక్షా శిబిరంలో గ్రామ కార్యదర్శి ప్రతిమ, గ్రామ రెవిన్యూ అధికారి ప్రత్యేకాధికారి ఆహ్వానించకుండా సభా కార్యక్రమాలునిర్వహించి నన్ను అవమాన పరిచారని ఇదేనా ప్రజాస్వామ్యమని అన్నారు. ప్రభుత్వం చేపట్టేఏ ఇతర కార్యక్రమాలకు పిలవకుండా మమ అనిపించి అభివృద్ధి పథకాలపైచర్చ నిర్వహించకుండా చేస్తున్నారని అభివృద్ధి పనులు కుంటుపడేటట్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ రెడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ తెదేపా నాయకులు, సర్పంచ్‌లుగా ఉన్న గ్రామాల్లో వైఎస్ఆర్ పార్టీనాయకులని వేరుచేస్తూ అవమానించే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ పద్దతి మార్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండలప్రచార కార్యదర్శి కనిమెరక త్రినాథ్, సత్యనారాయణరాజు, పలువురుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్పీ గ్రీవెన్సీకి 15 ఫిర్యాదులు



విజయనగరం: జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లా ఎస్పీ జి.పాలరాజు నేతృత్వం జరిగింది. 15 ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవటానికి ఆదేశాలు జారీచేశారు. రాజ్యలక్ష్మి అనే ఆమె బాలాజీ అనే వ్యక్తి చీటీల పేరుతో వసూలు చేసిన సొమ్ము తిరిగి ఇవ్వలేదని ఫిర్యాదుచేసింది. పార్వతీపురం జగన్నాధపురం గ్రామానికి చెందిన ధశరద్ తన హూమిని విశాఖ పెందుర్తికి చెందిన రాజేష్‌కుమార్ అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని ఫిర్యాదుచేశాడు.

గరివిడికి చెందిన ఎం.లక్ష్మి తన కోడలు తన్ని రిగ్గా చూడటంలేదని పిర్యాదుచేసింది. జొన్నగుడ్డి విజయనగరానికి చెందిన ఆర్.శ్రీనివాసరావు తనకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన నుంచి కొంత మొత్తాన్ని తీసుకున్న విశాఖకు చెందిన సత్యారావు మోసం చేశాడని ఫిర్యాదుచేశాడు.

తనను పెళ్ళిచేసుకుంటానని నమించి నన్ను ఓసం చేశాడని గజపతినగరానికి చెందిన ఒక ఆమె ఫిర్యాదు చేసింది. ఈ కార్యక్రమంలో స్ఫెషల్ బ్రాంచ్ సి.ఐ.లు వై.వి.శేషు, రామకృష్ణ కూడా పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

మెంటాడ : మండల కేంద్రమైన మెంటాడ గద్దిచెట్టు వద్ద జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

పాడుదమా స్వేచ్ఛాగీతంతో ప్రారంభించి నీటి కాలుష్యం, దోమకాటు వలన వచ్చే వ్యాధులు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మన పరిసరాలు ఏవిధంగా ఉంచుకోవాలి, వాటి నుండే రోగాలకు ఎలాంటి చర్యలు చేపట్టాలి వంటి విషయాలపై పాటలు, నాటికలు రూపంలో అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాకాలంలో డయేరియా, కలరా వంటి వ్యాధులువస్తాయని వీటిని ఎలా ఎదుర్కొవాలని సాంస్కృతిక విభాగం సభ్యులు వివరించారు. అలాగే ప్రజలు మూఢనమ్మకాలను నమ్మి మోసపోతున్నారని, సైన్స్ ద్వారా చేపట్టే కార్యక్రమాలను తూచతప్పకుండా చూసి వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని మోసపోకుండా ఉండాలని తెలిపారు. మన పరిసరాలు పరిశుభ్రతలేని కారణంగానే చెత్త నిల్వలు పేరుకుపోయినందువలనే దోమలు వృద్ధి చెంది, మనలను రోగాలభారిన పడేటట్లు చేస్తున్నాయని దాని కారణంగా ఆర్థికంగా ప్రజలు నష్టపోతున్నారన్నారు. మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డప్పుశ్రీను చేసిన మేజిక్‌షో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కారయ్రక్రమంలో జెవివి సభ్యులు గంర్డేటి అప్పలనాయుడు, రెడ్డి రాజగోపాల్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇ-ఆఫీస్‌లోనే ఫైళ్లన్నీ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా.హరి జవహర్‌లాల్



విజయనగరం : జిల్లాలోని అన్ని కార్యాలయాలు విధిగా ఇ-ఆఫీస్‌లోనే పైళ్లన్నీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ నిర్వహించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నూటికి నూరుశాతం పైళ్లన్నీ ఈ-ఆఫీస్‌లోనే సమర్పించాలని ఆయన సూచించారు. ప్రతి కార్యాలయం సంబంధిత శాఖాధిపతులకు వ్రాసిన లేఖలన్నింటిని జిల్లా కలెక్టర్ మార్కు చెయ్యాలని ఆయన సూచించారు. తద్వారా వివిధ శాఖలకు సంబంధించిన విషయాలు మోనటరింగ్ చెయ్యడానికి వీలు కలుగుతుందని ఆయన అన్నారు. వచ్చే సోమవారం నాటికి అన్ని కార్యాలయాలు ఈ-ఆఫీస్ ద్వారానే పూర్తిస్థాయిలో నిర్వహించాలని ఆయన సూచించారు. మీకోసం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసలుకోర్చి దరఖాస్తు చేస్తారని వాటిని తక్షణం పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ సూచించారు. మీసేవలో వివిధ సర్టిఫికేట్ల కోసం చేసిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి సర్టిఫికేట్ జారీ చెయ్యడానికి నిర్ణీత సమయం నిర్ణయించడం జరిగిందని, నిర్ణయించిన సమయం ప్రకారం జారీ చెయ్యాలనిఆయన సూచించారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం వేతనాలు అందజేయడంలోదేశంలోనే మన జిల్లా ప్రధమ స్థానంలో ఉందని ఆయన తెలిపారు. మెటీరియల్ కాంపొనెంట్‌పనులు నిర్వహించేందుకు తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, మెటీరియల్ కాంపొనెంట్ ఎక్కడ అవసరమున్న పనులు చేపట్టవచ్చునని ఆయన తెలిపారు. పాఠశాలలు ప్రహరీగోడలు, గ్రామాల్లో సిసి రోడ్లు,గోశాలలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు. పాఠశాలలప్రహరీ గోడలు నిర్మించడానికినిధులు చాలా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించి నిర్మాణాలు, సిసిరోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.వి.రమణారెడ్డి, డిఆర్ఓ ఆర్.శ్రీలత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరస్థుడు అరెస్ట్

విజయనగరం: స్థానిక ఒన్‌టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడిన కేరళా రాష్ట్రానికి చెందిన మలయుడం గోపాల్ నాయర్‌ను (55) పోలీసులు అరెస్టు చేశారు. పాల్‌గాట్ జిల్లాకు చెందిన ఈయన పాతనేరస్థుడని తెలిపారు. గస్తీ సిబ్బందిన రైల్వేస్టేషన్ సమీంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న గోపాల్‌నయర్‌ను ప్రశ్నించగా ఈ కేసుల వివరాలు బయటడ్డాయి. ఈ కేసునులు సుమారు ఒక లక్షా 50 వేల రూపాయల విలువైన బంగారుఆభరణాలను రికవరీ చేశారు. ఈ కేసును సిసిఎస్ డిఎస్పీ ఏ.ఎస్.చక్రవర్తి, సి.ఐ ఎం.కృష్ణమూర్తి, ఎస్.ఐ ఐ.రాజారావు, ఎస్.ఎస్.నాయుడు,ఎం.ఈశ్వరరావు తదితర ఒన్ టౌన్, రూరల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జానపద కళారూపాలు కాపాడండి

విజయనగరం:అంతరించిపోతున్న జానపద కళారూపాలను పరిరక్షించి, కళాకారులను ఆదుకునేందుకు అందరి కృషి ఉండాలని ది గోల్డెన్ హెరిటేజ్ ఆప్ విజయనగరంఛారిటబుల్ ఫౌండేషన్ అడ్మిన్ రాధికమంగిపూడి అన్నారు. గురజాడ కళా భారతిలో సంస్థ చేపటట్టిన దాతృత్వ కార్యక్రమంలో భాగంగా జరిగిన జానపద కళారూపాల ప్రదర్శన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ పాలరాజు జ్యోతిప్రజ్వలనంతో కార్యక్రమం ప్రారంభమైంది. తదుపరి జానకిరాం కోరాడ జానపదగీతం, నర్తనశాలభగవత్ నృత్యకళామందిర్ విద్యార్థుల నృత్యాలు, తప్పెటగుళ్ళు,కోలాటం, సాముగారడీ ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. బి.హెచ్.సూర్యలక్ష్మి సమన్వయకర్తగా కార్యక్రమం రసవత్తరంగా సాగింది.

### కర్మాగారం నిర్మించండి...లేదా భూములు వెనక్కి ఇవ్వండి

**జిందాల్‌పై లోక్‌సత్తా డిమాండ్**



విజయనగరం: పదమూడేళ్లు అయినా జిందాల్ అల్యూమియం కర్మాగారం నిర్మించకుండా రైతుల వద్ద భూమిని తీసుకుని పాలక, ప్రతిపక్షాలు ప్రేక్షకపాత్ర వహించటం ఎంతవరకు సబబని రాష్ట్ర లోక్‌పత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలక్టర్ కార్యలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు భూములు కోల్పయిన రైతు కుటుంబాలతో నిరసన వ్యక్తం చేశారు. 2002-08 మధ్యకాలంలో ఎస్.కోట మండలం కిల్తంపాలెం, మూలబొడ్డవర, ముషిడిపల్లి, పెదఖండేపల్లి పంచాయితీల పరిధిలో 12 వందల ఎకరాల జిందాల్ అల్యూమినియం కర్మాగారం కడతామని చెప్పి ప్రభుత్వం రైతుల భూములను సేకరించిందని తెలిపారు. భూసేకరణ జరిగినప్పుడు ఇచ్చిన హామీలను గాలికి ఒదిలేశారని దానివల్ల రైతు కుటుంబాలోల్ల ఉపాధి పోయిందని, అలాగే వారి పిల్లలకు విద్య దూరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు "ఆర్" కార్డులు ఇవ్వలేదని, ఫేరుధనం డబ్బు ఇవ్వలేదని కర్మాగారం కట్టకపోతే తిరిగి రైతులకు భూములు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు 150 కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు నిరసన వ& యక్తం చేశాయి. సమస&య త్వరలో పరిష్కారం కాకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లాకలక్టర్‌కు, ఆర్.డి.ఓకు వినతి పత్రం సమర్పించాయి. ఈ కార్యక్రమంలో అయితంశెట్టి శ్రీను, కాంద్రేగుల ఈశ&వరరావు, మిడతాన అప్పారావు, రామలక్ష్మి, మూర్తి, శ్రీనివస్, గిరిజన రైతులు రాజమ్మ, సింహాచలం, కొండబాబు, పైడితల్లి, సన్నిబాబు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.


## ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఫిర్యాదు చేస్తా

మెంటాడ : తెలుగుదేశం ప్రభుత్వం ఇటీవల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు చేపట్టిన నవనిర్మాణ దీక్ష శిబిరానికి ఇప్పలవలస ఎంపిటిసి చింత కాశీనాయుడు ప్రోటోకాల్ పాటించకుండా సభా కార్యక్రమాలు నిర్వహించారని, సభా హక్కులను ఉల్లంగించారని ఎంపిటిసి ఆరోపించారు. మండల కేంద్రమైన మెంటాడలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కాశీనాయుడు మాట్లాడుతూ తను ప్రాతినిద్యం వహిస్తున్న ఇప్పలవలస గ్రామంలో నవనిర్మాణ దీక్షా శిబిరంలో గ్రామ కార్యదర్శి ప్రతిమ, గ్రామ రెవిన్యూ అధికారి ప్రత్యేకాధికారి ఆహ్వానించకుండా సభా కార్యక్రమాలునిర్వహించి నన్ను అవమాన పరిచారని ఇదేనా ప్రజాస్వామ్యమని అన్నారు. ప్రభుత్వం చేపట్టేఏ ఇతర కార్యక్రమాలకు పిలవకుండా మమ అనిపించి అభివృద్ధి పథకాలపైచర్చ నిర్వహించకుండా చేస్తున్నారని అభివృద్ధి పనులు కుంటుపడేటట్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ రెడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ తెదేపా నాయకులు, సర్పంచ్‌లుగా ఉన్న గ్రామాల్లో వైఎస్ఆర్ పార్టీనాయకులని వేరుచేస్తూ అవమానించే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ పద్దతి మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండలప్రచార కార్యదర్శి కనిమెరక త్రినాథ్, సత్యనారాయణరాజు, పలువురుకార్యకర్తలు పాల్గొన్నారు.


### పాఠశాలలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డా.హరిజవహర్‌లాల్**

విజయనగరం : మండలస్థాయి అధికారి ఒక పాఠశాలను దత్తత తీసుకొని అన్ని వసతులు మెరుగుపర్చే విధంగా కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుండి మండలస్థాయి అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతి ఒక్క గెజిటెడ్ అధికారి పాఠశాలను దత్తత తీసుకొని ఆ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించడం, ఫర్నీచర్, రిపేర్లు, పెయింటింగ్‌లు అవసరమైన చోట కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేవిధంగా పాఠశాలల్లో వసతులుమెరుగుపర్చాలని, వాటికి అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, ఇంజనీరింగ్ విభాగాలు, మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ఐదు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీలు ప్రతివారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వాటికి సంబంధించిన కార్యక్రమాలపై సమీక్షించి అవసరమైన సలహాలు, సూచనలను అందజేస్తాయని, వాటి ప్రకారం అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## 2019 నాటికి 'వర'మిస్తాం

బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలవరం నిర్మాణంలో డయాఫ్రంవాల్ పూర్తిచేయడం ఓ చరిత్ర. పోలవరం పూర్తయితే 7 లక్షల ఎకరాలకు నీరందుతుంది. ఎవరెన్ని అడ్డంకులు పెట్టినా సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేస్తాం. దేశంలో రెండు నదులను అనుసంధానం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. త్వరలోనే వంశధార, నాగావళి, పెన్నా, గోదావరి నదులను అనుసంధానం చేస్తాం. నదుల అనుసంధానంతో నీటి కరువును పారదోలాలి. వర్షపు నీటిని భూగర్భ జలంగా మార్చుకోవాలి అని అన్నారు.

## నిధుల దుర్వినియోంగపై దర్యాప్తు జరపరా?

గృహ నిర్మాణ పథకాలకు మోడీ సర్కారు డబ్బులిస్తుంటే ప్రచారం మాత్రం చంద్రబాబు చేసుకుంటున్నారని కన్నా విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం వివిధ పథకాల నుండి కేంద్రం నిధులిస్తుంటే వాటిని దారి మళ్లించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆరోపించారు. చంద్రబాబుకు ధైర్యముంటే ఈ ఆరోపణలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోంటే ఆ ప్రాజెక్టు నిర్మాణ ఘనత తమదిగా తెదేపా ప్రభుత్వం చెప్పుకోవటం సిగ్గుచేటని భాజపా మహిళా నేత దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. రాష్ట్రంలో భాజపా నేతలపై జరుగుతున్న దాడులను ఇకనైనా ఆపాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపాకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ మహాధర్నా

ప్రధాని నరేంద్రమోదీపై టీడీపీ నేతల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆందోళన బాట పట్టింది. ఇందులో భాగంగా సోమవారం ఉదయం అమరావతి ధర్నాచౌక్‌లో బీజేపీ మహాధర్నా చేపట్టింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, గోకరాజు గంగరాజు, మాణిక్యాలరావు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ టీడీపీ పాలనలో నియంతృత్వ ధోరణి పెరిగిపోయిందని మండిపడ్డారు. బీజేపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు మోసాలను, మాయమాటలను ప్రజలకు వివరిస్తామన్నారు. రాజకీయ లబ్దికోసం బీజేపీపై బురదజల్లుతున్నారని కన్నా లక్ష్మీనారాయణ విరుచుకుపడ్డారు.

## పశ్చిమలో అత్యధిక సీట్లు గెలుస్తాం

సోమవారం ప్రజాసంకల్పయాత్రలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై వైవీ నిప్పులు చెరిగారు. కేవలం దోచుకోవడం కోసమే కేంద్రం నుంచి పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు మొత్తం అవినీతిమయం అని, ముడుపుల మాయగా అభివర్ణించారు. ప్రాజెక్టు పేరుతో ప్రజల సొమ్మును దోపిడీ చేస్తున్నారంటూ విమర్శలు ఎక్కుపెట్టారు.

కొత్త నిర్మాణ సంస్థకు నామినేషన్‌పై మూడు రెట్లు పెంచి ఇవ్వడం దోపిడీలో భాగమని సుబ్బారెడ్డి ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టులో జరుగుతున్న అవినీతిని కాగ్ ఎండగట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. 2019లోపు పోలవరాన్ని కేంద్రమే నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విభజన చట్టంలోని హామీల అమలకు తుది వరకూ పోరాడతామని వైవీ స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా, పోలవరం, రైల్వేజోన్ హామీలను కేంద్రం నెరవేర్చేంత వరకూ తమ పోరాటం ఆగదని తెలిపారు.

పశ్చిమ గోదావరిలో టీడీపీ ఎమ్మెల్యేల అవినీతి తారాస్థాయికి చేరకుందని ఆయన విమర్శించారు. గత ఎన్నికల్లో 15 స్థానాల్లో టీడీపీని నెగ్గిస్తే అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యేలు ప్రజలను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. పశ్చిమ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందులో భాగంగానే ప్రతిపక్షనేత వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు విశేష స్పందన లభించిందని వెల్లడించారు.

రాబోయే ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబుకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వండి

- ఐదవ వార్డు వాంబే కాలనీలో సోమవారం ఆకస్మిక పర్యటన
- అపారిశుధ్య పరిస్దితులు చూసి ఆశ్చర్యపోయిన మంత్రి
- తక్షణం పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశం
- రాష్ట్ర మానవవనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నం :- జివియంసి జోన్-1 ఐదవ వార్డు లోని వాంబే కాలనీని రాష్ట్ర మానవవనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు సోమవారం కమిషనర్ హరినారాయణన్ తో కలసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాంబే కాలనీ పారిశుధ్యం సక్రమంగా లేకపోవడాన్ని చూసి ప్రజారోగ్య, పారిశుధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

తక్షణం పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశించారు. మురుగునీటిని కాలువల ద్వారా బయటకు పంపించాలని పేర్కొన్నారు. ఆదేవిధంగా కాలనీ గృహాలు శిధిలావస్థలో ఉన్నందున గృహాలు మరమ్మత్తు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఇటువంటి పరిస్దితులు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

అనంతరం ఆయన ఇంటింటికి తిరిగి ఇళ్ళను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యటనలో జివియం సి కమిషనర్ హరినారాయణన్, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి సూచనలు

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆరెస్సెస్ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై బోధించిన ప్రజాస్వామిక విలువలు ఆ ఒక్క సంస్థనే కాదు, అన్ని రాజకీయపక్షాలు సహా దేశ ప్రజలు సర్వదా మననం చేసుకోదగినవి. జాతీయతను, దేశభక్తిని నిర్వచించడంతోపాటు, లౌకికత్వం, బహుళత్వం మొదలైన విలువలను వివరించారు. లౌకికత్వం, సమ్మిళితత్వమే మన విశ్వాసం (మతం) అని స్పష్టంచేశారు. భారత జాతీయత అంటే ఒక భాష, ఒక మతం, ఒక జాతి మాత్రమే కాదు అని ఆయన స్పష్టం చేశారు. జాతీయతను మతం ప్రాతిపదికగా నిర్వచించే ప్రయత్నం చేస్తే, మన జాతీయతాభావం పలుచనై పోతుందని ఆయన హెచ్చరించారు. బహుళత్వం, సహనంలోనే భారతీయ ఆత్మ ఉంటుందని కూడా ఆరెస్సెస్ సమావేశంలో ఆయన నిస్సంకోచంగా చెప్పారు. నేను కండ్లు మూసుకొ ని భారత్‌ను స్వప్నిస్తే, కోటీ ముప్ఫై లక్షల మంది 122 భాషలు మాట్లాడటం, ఏడు ప్రధాన మతాలను ఆచరించడం, మూడు ప్రధాన మానవ జాతుల వారుండటం కాంచి అశ్చర్యచకితుడనవుతాను అంటూ ప్రణబ్ భారతీయ సమాజంలోని వైవిధ్యాన్ని ఆవిష్కరించారు. ప్రజానీకాన్ని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతులను చేసేందుకు హిందూ జాతీయవాదాన్ని ఆశ్రయించిన బాలగంగాధర్ తిలక్‌ను, లౌకిక ప్రజాస్వామిక విలువలతో కూడిన ఆధునిక భారతాన్ని ఆవిష్కరించడానికి స్వాతంత్ర్యోద్యమ సేనానిగా, తొలి ప్రధానిగా అహరహం తపించిన జవహర్‌లాల్ నెహ్రూను ఆయన ఏకధాటిగా ఉదహరించడంలో ఆయనలోని సుదీర్ఘ రాజకీయ అనుభవం ద్యోతకమవుతున్నది. భారతీయతలోని భిన్నత్వాన్ని బోధించడం ద్వారా ఆయన హిందు- హిందీ మాత్రమే భారత జాతీయత కాదని పరోక్షంగా ఆరెస్సెస్ శిక్షకులకు వివరించారు. భారతీయ సమాజం ఏకశిలా స్వరూపం కాదని బోధించారు. ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా రాజకీయాలకు అతీతులు, సార్వత్రిక ఆమోదం పొందవలసిన వ్యక్తి అయినప్పటికీ, ఆయన ఆరెస్సెస్ ఆహ్వానాన్ని ఆమోదించడం విమర్శలకు తావిచ్చింది. దశాబ్దాల పాటు కాంగ్రెస్ రాజకీయాల్లో ఉండి, కేంద్ర మం త్రిగా మరెవరూ చేపట్టనంతటి బాధ్యతలు నిర్వహించిన ప్రణబ్ ముఖర్జీ లౌకిక విలువలకు కట్టుబడిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రణబ్ వంటి సీనియర్ నాయకుడు ఆరెస్సెస్ శిక్షకుల సమావేశానికి హాజరుకావడం ఆయన అభిమానులకు జీర్ణించుకోలేని విషయం. ప్రణబ్ కుమార్తె, కాంగ్రెస్ నాయకురాలు శర్మిష్ట కూడా అభ్యంతరం చెప్పారు. కాంగ్రెస్, వామపక్షాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. ప్రణబ్ హాజరుకావడం వల్ల ఆరెస్సెస్‌కు ఆమోదనీయత వస్తుందనేది ఇందుకు ప్రధాన కారణమై ఉంటుంది. ఎన్ని విమర్శలు వచ్చినా ప్రణబ్ ముఖర్జీ ఆరెస్సెస్ సమావేశానికి వెళ్ళాలన్న అభిప్రాయాన్ని మార్చుకోలేదు. ఆయన ఎంతో తర్కించుకునే ఈ నిర్ణయానికి వచ్చి ఉం టారు. వెళ్ళి తాను చెప్పదలుచు కున్నది చెప్పాలని నిర్ణయించుకున్నారు. ఆరెస్సెస్ సమావేశానికి ప్రణ బ్ వంటి లౌకిక నాయకుడు హాజరు కావడాన్ని జీర్ణించుకోలేని వారు కూడా ఆయన ఆరెస్సెస్ శిక్షకులకు ఇచ్చిన ప్రబోధాన్ని ప్రశంసించడం విశేషం. ప్రణబ్ ఆరెస్సెస్ సమావేశానికి పోకపోవలసింది. కానీ ఆయన నుంచి ఆశించిన ప్రసంగమే వచ్చింది. అచ్చమైన జాతీయవాదం, రాజ్యాంగం పట్ల గౌరవం, బహుళ సమాజం, సమ్మిళిత సంస్కృతి గురించి చెప్పారు అని ఒక వామపక్ష నేత వ్యాఖ్యానించారు. ప్రణబ్ మాత్రమే కాదు, ఉన్నత స్థాయి వ్యక్తులు కొందరు ఒక స్థాయికి వచ్చిన తర్వాత పార్టీలు, భావజాలాల చట్రంలో ఇమడరు. ఆరెస్సెస్ సమావేశానికి ప్రణబ్ ముఖర్జీ హాజరుకావడం ఎంత వివాదాన్ని రగిలించినప్పటికీ, ప్రజాస్వామిక విలువలపై చర్చను ముందుకుతెచ్చింది. భిన్న భావజాలాల మధ్య సంభాషణ అవసరాన్ని దృఢంగా చెప్పింది. ప్రణబ్ ప్రవచించిన బహుళత్వం,లౌకికవాదం, భిన్నత్వం మొదలైన విలువలను ఆరెస్సెస్ స్వీకరిస్తుందా అని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి రణదీప్ సుర్జేవాలా దెప్పిపొడిచారు. అయితే తాము భిన్నమైన అభిప్రాయాలను గౌరవిస్తామనడం కూడా గమనార్హం. భారతీయులుగా, కాంగ్రెస్‌వారిగా మేం ప్రజాస్వామిక చర్చను విశ్వసిస్తాం. భిన్న భావజాలాల మధ్య సంభాషణ ఔన్నత్యాన్ని గుర్తిస్తాం. కానీ ప్రజాస్వామిక విధానంలో, స్వేచ్ఛా దృక్పథంతో, ఎదుటివారి అభిప్రాయాన్ని ఆమోదించగలమని, మారగలమని కోరుకున్నప్పుడే సంభాషణ సాధ్యమవుతుంది అని సుర్జేవాలా అభిప్రాయపడ్డారు. ప్రణబ్ సమక్షంలో ఆరెస్సెస్ అధినేత భగవత్ కూడా చర్చించుకోవలసిన అవసరాన్ని గుర్తించారు. అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. వాదాలు సాగతుండవచ్చు.

# బాల కార్మిక నిర్మూలన వ్యవస్థపై కదలండి

## జిల్లా ఎస్పీ జి. పాలరాజు పిలుపు



విజయనగరం : అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పోలీసు శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, విజయనగరం జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జి. పాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు మాట్లాడుతూ సమాజంలో నేడు బాలలు అనేక ఖార్ఖానాలు, హెూటళ్ళు, వాణిజ్య సముదాయాల్లోను కార్మికులుగా మనకు నిత్యం దర్శన మిస్తున్నారన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను బాలల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చేపడుతున్నప్పటికీ బాలలతో పనులు చేయించుకొనే వారిలో మార్పులు రావడం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ తీవ్రంగా పరిగణించాలని, బాలలను కార్మికులుగా వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలలు కార్మికులుగా మారడానికి ప్రధాన కారణం తల్లిదండ్రులు వారి పిల్లలను నిర్లక్ష్యం చేయడమేనన్నారు. ఇలా నిర్లక్ష్యానికి గురైన బాలలే నేడు కార్మికులుగాను, భవిష్యత్తులో నేరస్థులుగా మారుతున్నారన్నారు. బాలలను కార్మికులుగా మారేందుకు సమాజం కూడా పరోక్షంగా ఒక కారణంగా నిలుస్తుందన్నారు. బాల

కార్మికులును ప్రోత్సహిస్తున్న వ్యక్తుల షాపులలో కొనుగోలు చేయం అనేంత మార్పు ప్రజలలో రావాల్సి ఉందన్నారు. అంతేకాకుండా, బాలలను కార్మికులుగా పనికి వినియోగించే వారిపై భారీగా జరిమానా విధించాల్సిన అవసరం, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ఏడాది పోలీసుశాఖ 'ఆపరేషన్ ముస్కాన్' పేరుతో 240మంది బాల కార్మికులను గుర్తించి, వారు చదువు కొనేందుకుగాను బడులలో చేర్పించామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సంవత్సరానికి ఒక్కసారి కాకుండా నిరంతరం చేపట్టడం ద్వారా బాల కార్మికులు లేని జిల్లాగా విజయనగరాన్ని మార్చవచ్చునని, అందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతతో తమ వంతు సహకారాన్ని బాలల హక్కులను సంరక్షించేందుకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పోలీసుశాఖకు అందించాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబరు పెంకి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతీ ఐదు నిమిషాల కొకసారి బాలల హక్కులు హరించబడుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులు నేడు మనకు ఏర్పడడం దురదృష్టకరమన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు పోలీసుశాఖ సహకారంతో సంయుక్తంగా కృషి చేస్తున్నామన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వి.లక్ష్మణ రావు, జిల్లా జ్యువెనల్ ప్రొబేషనరీ అధికారి ప్రభాకర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి లక్ష్మి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఆవశ్యకత గురించి ప్రసంగించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రికను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఆవిష్కరించారు. అంతేకాకుండా, ఈ సమావేశానికి హాజరైన వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు అధికారులుచే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు శక్తి వంచన లేకుండా తమ వంతుకృషిని చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పెంకి చిట్టిబాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వి.లక్ష్మణ రావు, జిల్లా జ్యువెనల్ ప్రొబేషనరీ అధికారి ప్రభాకర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి లక్ష్మి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వైవి శేషు, జి. రామకృష్ణ, ఆర్ఐ శంకరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డా.హరిజవహర్‌లాల్

విజయనగరం : మండలస్థాయి అధికారి ఒక పాఠశాలను దత్తత తీసుకొని అన్ని వసతులు మెరుగుపర్చే విధంగా కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుండి మండలస్థాయి అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతి ఒక్క గెజిటెడ్ అధికారి పాఠశాలను దత్తత తీసుకొని ఆ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించడం, ఫర్నీచర్, రిపేర్లు, పెయింటింగ్‌లు అవసరమైన చోట కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని ఆయన సూచించారు. విద్యార్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేవిధంగా పాఠశాలల్లో వసతులు మెరుగుపర్చాలని, వాటికి అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, ఇంజనీరింగ్ విభాగాలు, మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ఐదు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీలు ప్రతివారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వాటికి సంబంధించిన కార్యక్రమాలపై సమీక్షించి అవసరమైన సలహాలు, సూచనలను అందజేస్తాయని, వాటి ప్రకారం అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల20న పార్వతీపురం, 21న విజయనగరం డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించి ఉదయం పూట సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, మధ్యాహ్నం పూట రెవిన్యూకు సంబంధించిన అంశాలను సమీక్షించడం జరుగుతుందని,

ఈ సమీక్షకు అన్ని శాఖల అధికారులు, మండలస్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు.

ఈ టెలికాన్ఫరెన్స్‌లోసంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.శ్రీలత, మండలస్థాయి అధికారులుతదితరులు పాల్గొన్నారు.

### టీం ఇండియా నుంచి మరో కీలక ప్లేయర్ ఔట్

బెంగళూరు: ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కి ముందు భారత్‌కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే టీం ఇండియా జట్టు నుంచి గాయాల కారణంగా కెప్టెన్ విరాట్ కోహ్లీ, కీపర్ వృద్ధిమాన్ సాహా దూరమయ్యారు. తాజాగా టీం ఇండియా పేసర్ మహ్మద్ షమీ కూడా ఈ టెస్ట్ మ్యాచ్‌కి దూరమయ్యాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో నిర్వహించి ఫిట్‌నెస్ టెస్టులో షమీ విఫలమయ్యాడు. దీంతో ఈ సిరీస్ కోసం ప్రకటించిన 15 మంది జట్టు సభ్యుల నుంచి అతని పేరును తొలగించారు. అతని స్థానంలో ఢిల్లీ బౌలర్ నవదీప్ సైనీని జట్టులోకి తీసుకొనే అవకాశం ఉంది. గతంలో సౌతాఫ్రికా పర్యటనలో సైనీ భారత్ జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. కానీ అప్పుడు అతనికి ఆడే అవకాశం రాలేదు. అయితే ఆ తర్వాత అతను డొమెస్టిక్ క్రికెట్‌కే పరిమితమయ్యాడు.

ఈ నేపథ్యంలో అతను విదర్భ జట్టుని ఫైనల్స్ వరకూ తీసుకెళ్లాడు.

## సమయం

### జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

| మాసం : అధిక జ్యేష్ట ; తిథి : త్రయోదశి ఉ.5.47; చతుర్ధశి రా.తె.3.58; కృత్తిక సా.6.27; ఉ.వ.6.51ల 8.23. | మంగళవారం 12-06-2018 |
|---|---|

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు.

c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదు రవుతుంది.

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థనలు ప్రేమ వ్యవహా రాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవ హారాలు మీరు కోరుకున్నట్లు గానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగిం చుకోవాలి.

f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవు తాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పుదు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది.

i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి.

k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.

# సీసీ రోడ్డు, పలు అభివృద్ధి పనులు ప్రారంభం



అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలంలోని మార్టూరు గ్రామంలో సిమ్మెంటు రోడ్డులను మరియు సిమ్మెంటు కాలువలను యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు మరియు విశాఖపట్నం (రూరల్) జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేశ్ బాబు ప్రారంభించినారు. అనంతరం మార్టూరు గ్రామం లో మహాత్మాగాంధీ విగ్రహన్ని ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షులు, మండల తెలుగు దేశం పార్టీ అద్యక్షులు, సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు కె.వి. రమణ, టి.డి.పి నాయకులు కె.కె.వి.ఎన్. వర్మ, ఏం.పి.టి.సి సభ్యులు, అభిమానులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనినారు.

అచ్యుతాపురం మండలంలోని

మడుతూరు గ్రామంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు మరియు విశాఖపట్నం (రూరల్) జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేశ్ బాబు గారు సందర్శించినారు...

మునగపాక మండలం, ఒంపోలు గ్రామంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఎమ్.ఎల్.ఎ గ్రాంటు రూ. 5.00 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణమునకు యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు మరియు విశాఖపట్నం(రూరల్) జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేశ్ బాబు శంఖుస్థాపన చేసినారు.



# జివిఎంసి గ్రీవెన్సుకు 143 ఫిర్యాదులు

విశాఖపట్నం :- జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 143 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 143 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 43 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 5, నాలుగవ జోన్‌కు సంబంధించి ఏడు, ఐదవ జోన్‌కు సంబంధించి 76, ఆరవ జోన్‌కు సంబంధించి 12 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 31, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 15, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 41, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగానికి సంబంధించి మూడు, ఉద్యానవనశాఖ కు సంబంధించి రెండు, సిటివెటర్నరీ విభాగానికి సంబంధించి ఒకటి, యుసిడి విభాగానికి సంబంధించి 5, యుజిడి విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 29, ఇతరులకు సంబంధించి 15 పిర్యాదులు అందాయి.

# డయల్ యువర్ కమిషనర్‌కు 12 ఫిర్యాదులు

విశాఖపట్నం, జూన్ 11 :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 12 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి ఐదు, ఆరవజోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి.

సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

ప్రజల నుండి అందిన ఫిర్యాదులను

# అధికారులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

**- మీ కోసం (ప్రజావాణి 288 దరఖాస్తులు) - డయల్ యువర్ కలెక్టర్‌కు 14 కాల్స్**



విశాఖపట్నం : జిల్లాలో అన్ని మండలాల నుండి ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వస్తారని వారి సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు ఎ.జె.సిలు ప్రజల నుండి వచ్చిన పిటిషన్స్ స్వీకరించి వారి సమస్యలను విన్నారు. అదే విధంగా సోమవారం డయల్ యువర్ కలెక్టర్‌కు 14 కాల్స్ రాగా, 288 పిటిషన్స్‌ను ప్రజలు స్వయంగా వచ్చి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాటిని సంబంధిత అధికారులను పిలిచి ఆయా సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్-2 ఎ.సిరి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సర్టిఫికేట్‌లు పంపిణీ



భీమునిపట్నం : : హిందీ భాష నేర్చుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. ఆదర్శ హిందీ ప్రేమీమండలి అద్యక్షులు కె.ఎస్. కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన రెండో విడత హిందీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో గంటానూకరాజు సర్టిఫికెట్ లను అందజేసారు ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు. అందువలన విద్యా ర్థిని, విద్యార్థులు హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. కె.ఎస్.కృష్ణారావు మాట్లాడుతూ హిందీ ప్రచారసభను మన జాతిపిత మహాత్మాగాంధీ 1918 లో స్థాపించినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.యోగి,వి.దుర్గ కె.అప్పన్న,దాసరి.వెంకటేష్, ఎం.సంజీవ్,కనకల.అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో

# చంద్రన్న బీమా అందజేత



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో చవ్వకుల రామారావు అనారోగ్యము కారణంగా సోమవారము మృతిచెందారు. దహన ఖర్చులు నిమిత్తము వారు సతీమణి చవ్వకుల లక్ష్మికి ఐదువేలు రూపాయలు చంద్రన్న బీమాను మండల టిడిపిప్రదానకార్యదర్శి పైల రామచంద్రరావు చేతులు మీదుగా అందజేశారు. అనంతరము ఆయన మాట్లాడుతూ చంద్రన్నబీమా పేద ప్రజలు పాలిట గొప్పవరమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మిగతా లక్షతోంభై ఐదు వేలురూపాయలు కార్యము రోజున అంద జేస్తామని బీమా మిత్ర హేసురత్నం తెలిపారు.

# ఇఫ్తార్ విందుకు మంత్రి గంటా హాజరు



భీమునిపట్నం : స్థానిక సుభాష్ రోడ్డు లో ఉన్న మాజీ కౌన్సిలర్ షేక్ షాజహాన్ ఇంటికి ఇఫ్తార్ విందుకు మంత్రి గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. రంజాన్ సందర్భంగా షాజహాన్ మంత్రి ని విందుకు ఆహ్వానించారు. షాజహాన్ ఆహ్వానం మేరకు గంటా విందుకు హాజరయ్యారు. విందుకు గంటా షాజహాన్ ఇంటికి వెళ్ళడంతో షాజహాన్ కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం షాజహాన్ కుటుంబ సభ్యులతో ఫొటోలు దిగారు. అనంతరం గంటా మసీద్ ను సందర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబు , భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, టీడీపీ నాయకులు యరబాలా అనీల్ ప్రసాద్, షేక్.అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగులకు బస్‌పాస్‌ల జారీ

రావికమతం : రావికమతంలోని దివ్యాంగుల సమావేశం మందిరంలో మంగళవారం ఆర్టీసి బస్‌పాస్‌లు జారీ శిబిరం నిర్వహిస్తున్నట్టు మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు అమరపల్లి రామజోగి నర్సింగరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి ఆర్టీసి డిపోకు చెందిన అధికారులు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు శిబిరం నిర్వహించి అర్హత ఉన్న వారికి ఆర్టీసి గ్రామీణ జిల్లా, సిటీ బస్‌పాస్‌లు జారీ చేస్తారని చెప్పారు. దివ్యాంగుల గుర్తింపునకు సంబంధించిన సదరం ధృవపత్రం, ఆధార్, రేషన్ కార్డుల జెరాక్స్ కాపీలతో పాటుగా రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు వెంట తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని నర్సింగరావు తెలిపారు.

# సాటి వారిని ఆదుకోవాలి



భీమునిపట్నం : సాటి మనిషిని ఆదుకోలేని జన్మమెందుకని వి.కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక మణిస్వీట్ షాప్ యజమాని కిషోర్ జన్మదినం సందర్భంగా భీమిలి నవజీవన్ అనాధ ఆశ్రమంలో 30 మంది అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మనిషి పుట్టారంటే దానికి ఒక అర్థం ఉండాలనీ తెలిపారు. అందుకే తోటివారికి సహాయం చేయాలని సహాయం చేయలేని జన్మంనకు అర్థం లేదని అన్నారు. కిషోర్ తన కుమార్తె జన్మదిన సందర్భంగా ఈవిధంగా సహాయం చేసారు. అదే విధంగా తన జన్మదినం సందర్భంగా సహాయం చెయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటలక్ష్మి, మహేష్, సుబ్బు,సుశీల్, అవినాష్,భాను తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల గుడ్ల బిల్లులను తక్షణమే చెల్లించాలి



ధర్నా చేస్తున్న దృశ్యం

గొలుగొండ : అక్టోబర్, నవంబర్, డిసెంబరు మూడు నెలల గుడ్ల బిల్లులు వెంటనే ఇవ్వాలని ఏపి మధ్యాహ్న భోజనం పథకం గొలుగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా . మధ్యాహ్న భోజన పథకం జిల్లా అధ్యక్షులు ప్రసన్న మాట్లాడుతూ గత 2017 సంవత్సరంలో మూడు నెలల గుడ్లు కొన్ని విద్యార్థులకు పెట్టడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు గుడ్లు ఇల్లు ఇవ్వడం జరగలేదన్నారు. సుమారు ఈ గుడ్ల బిల్లు రూ.5లక్షలు ఉండవచ్చునన్నారు. కొన్ని వీటిపై ఎన్ని సార్లు అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికి వచ్చి ఎటువంటి సమాధానం లేదన్నారు. ఈ సమస్యను స్పందించి వెంటనే పరిష్కారం చూపాలన్నారు. లేనిపక్షంలో భేషరతులో జరిగే కార్యక్రమానికి మేరే బాధ్యత తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో, సిఐటియు నాయకులు ఆర్ఎ.నాయుడు, నిర్వాహకులు జానిషీ, జ్యోతి, నాగమణి, రమణమ్మ, సుమారు 30 మంది పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున వైసీపీలో చేరిన యువకులు



అనకాపల్లి : పట్టణంలోని లోక్ సత్తా పార్టీకి చెందిన సుమారు 100 మంది యువకులు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తీర్ధ పుచ్చుకున్నారు. స్ధానిక వైఎంఎ హాలులో జరిగిన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మారిశెట్టి భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్ధులు, యువకులు, ఆ పార్టీలో చేరారు. వీరందరికి అనకాపల్లి నియోజక వర్గ సమన్వయ కర్త గుడివాడ అమర్‌నాథ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మారిశెట్టి భాస్కర్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన, నవరత్నాలకు ఆకర్షితులపై, పార్టీలో చేరడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామని ప్రకటించారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా, పనిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం గుడివాడ అమర్‌నాథ్, రాష్ట్ర కార్యదర్సి దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు మందపాటి జానకి రామరాజు, సూరిశెట్టి రమణ అప్పారావు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మండల పార్టీ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, దంతులూరి శ్రీధర్ రాజు, పిడి గాంది, తదితరులు ప్రసంగిస్తూ పార్టీలో కష్టపడిన ప్రతీ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త పని చేయా లన్నారు. ఈ సమావేశంలో భీశెట్టి జగన్‌తో పాటు, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో నందమూరి బాలకృష్ణ 58వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ముందుగా కేక్ కట్ చేసారు.అనంతరం పిల్లలకు స్వీట్లు పంచారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగీశ్వర్రావు, ప్రచార కార్యదర్శి ఊళ్ళ దుర్గా రావు,అధికార ప్రతినిధి మారోజు సంజీవ్ కుమార్, కార్యదర్శులు కొక్కరి అప్పన్న,నమ్మి శ్రీరాములు, తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పడిన వర్షాలకు పంటలకు మేలు

రోలుగుంట : వారం రోజులుగా అడపాడపా కురుస్తున్న వర్షాలు పంటలు ఊపిరిపోశాయి. ఈ వేసవిలో కాసిన ఎండలకు కొనసాగితే పంటలు పూర్తిగా నాశనమైపోతాయని రైతులు ఆశలు వదులుకున్నారు. ఈ తరుణంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు పంటలకు జీవనం పోశాయి. మండలంలో రోలుగుంట, శరభవరం, కొమరవోలు, నిండుగొండ, వడ్డిప, బుచ్చింపేట తదితర గ్రామాల్లో రైతులు సుమారు 1100 ఎకరాల విస్తీర్ణంలో చెరకు తోటలను కార్శి పంట కోసం అంచనాలుగా వ్యవసాయాధికారి సూచనలు పాటిస్తూ కటింగ్ చేశారు. తర్వాత చెత్త కప్పి కార్శి ఎదుగుదలకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. తర్వాత ఎండలు తీవ్రతరం అవరం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడటంతో చెరకు చిగురు పెట్టింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు గరిమండలో వైద్య శిబిరం

కొయ్యూరు : పోలిసింగ్‌లో భాగంగా కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ గరిమండలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంప ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**డ్రైవింగ్ లైసెన్స్ పడిపోయినది**

ఐపోలవరం మండలం గుత్తినదీవికి చెందిన కె.వి.వి. శ్రీకాంత్ S/o. కె.సత్యనారాయణకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ పై 2008 064 పడిపోయింది. ఈ నెల 4వ తేదీన గుత్తినదీవి ఇంటివద్ద నుండి యానాం భీమ్‌నగర్ ఏటిగట్టు రోడ్డు మార్గంలో యానాం వస్తుండగా మార్గం మధ్యలో పడిపియింది ఇది ఎవరికైనా దొరికినయెడలా ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాను.

కె.వి.వి.శ్రీకాంత్,
S/o. కె. సత్యనారాయణ,
డోర్‌నెం. 2-50, గుత్తినదీవి,
ఐపోలవరం మండలం,
తూర్పుగోదావరి జిల్లా,
సెల్‌నెం 9490874443.

**రేషన్‌కార్డు పడిపోయినది**

యానాం పరంపేటకు చెందిన కోడూరి ధర్మరాజు, S/o.వెంకటరత్నంకు చెందిన రేషన్ కార్డు నెం 464405 పడిపోయినది. మే 28వ తేదీన పరంపేట నుండి ఆఫీసు పని నిమిత్తం యానాం వస్తుండగా కురసంపేట ప్రధాన రోడ్డు మార్గంలో రేషన్ కార్డు పడిపోయినది. ఇది ఎవరికయినా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుతున్నాము.

కోడూరి ధర్మరాజు
S/o. వెంకటరత్నం,
డోర్ నెం: 6-6-034,
పరంపేట, యానాం.
సెల్ నెంబర్ : 9618045623

**In the Honourable Court of IIIrd Additional Chief Metropolitan Magistrate at Gajuwaka.**

**DVC-3/2018**

**Between:-**
**Koyilada Venkata Jayasri & other ...Petitioners**
**And:-**
**Koyilada Venkata Kumara Swamy & 8 others ...Respondents**
**To**
**Respondent No-1**
**Koyilada Venkata Kumar Swamy, S/o. Surya Raju, aged-50 yrs, R/o-53-28-2/1, KRM Colony, Maddilapalem, Visakhapatnam.**
**Respondent No-4**
**Koyilada Jagadeswara Rao**
**S/o.Surya Rao, Age - 55 yrs, Rest-do-**
**Respondent No-7**
**Koyilada Varalakshmi**
**W/o.Chandra Sekhar,**
**aged- 40 yrs, Rest-do-**
**Respondent No - 8**
**Adi lakshmi**
**age- 50 yrs, Rest-do-**

Please take notice that the above named petitioner instituted the above DVC against you and the same stands posted to **06-07-2018 at 10:30 am** for your appearance on that day you are personally or through Advocate attend before the Honourable Court at **10:30 Am** failing which the matter will be heard and determined in your absence exparte, as per law.

**P.G.BHAVANI**
**Advocate**
**Visakhapatnam-530 001**
**Cell: 9491897487**

# బ్రాండిక్స్‌లో హీరో విశాల్ సందడి





మాట్లాడుతున్న విశాల్

అచ్యుతాపురం : ప్రముఖ వర్ధమాన సినీ నటుడు విశాల్ సోమవారం అచ్యుతాపురంలోని ఎస్ఈజెడ్‌లో సందడి చేశారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ పార్కు పరిధిలో 18 వేల మంది ఉద్యోగులను ఆయన కలుసుకొని వారితో ముచ్చటించారు. వేలాది మంది ఉద్యోగులు ఒకే కుటుంబంలో కలిసిమెలసి ఇక్కడ పని చేయడం, ఉద్యోగుల ఐక్యత, బ్రాండిక్స్ యాజమాన్యం వారిపై చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. థియేటర్లో హుదూద్ తుపాన్ రోజున జరిగిన పలు దుర్ఘటనలు తాను వీక్షించానని, ఆ సందర్భంగా సంస్థకు జరిగిన నష్టం కూడా తనను కలిచి వేసిందన్నారు. అయితే అనతి కాలంలోనే మళ్లీ పూర్వస్థితికి చేరుకొని పరిశ్రమ విజయపథంలో నడపటం మంచి పరిణామమన్నారు. సంస్థ సిఈఒ రఘుపతి తమిళంలో విశాల్‌కు బ్రాండిక్స్ సంస్థ గురించి వివరించారు. అనంతరం విశాల్ బ్రాండిక్స్ 1 బ్రాండిక్స్ 3సీడ్స్ కంపెనీలు సందర్శించి ఉద్యోగుల పనితీరును చూసి వారిని అభినందించారు. అనంతరం దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల వెస్టన్ టాయిలెట్స్‌ని ప్రారంభించి దివ్యాంగులైన విద్యార్థులతో కొంత సమయం గడిపి దివ్యాంగుల పిల్లలతో ముచ్చటించారు.

బ్రాండిక్స్ పరిధిలో ఇండియన్ పార్టన్ దొరస్వామి వచ్చిన తర్వాత ఉద్యోగులకు మంచి సౌకర్యాలు కల్పించారని, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు బ్రాండిక్స్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆడపిల్లల వైద్య శిబిరాలు, అనేక సేవా కార్యక్రమాలు బ్రాండిక్స్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆడపిల్లల వైద్య శిబిరాలు, అనేక సేవా కార్యక్రమాలు బ్రాండ్ ఎక్స్ ఇండియన్ పార్టనర్ దొరైస్వామి నిర్వహించడాన్ని విశాల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రాండిక్స్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగన్ ప్రజా సంకల్ప యాత్ర విజయవంతం చేద్దాం



రావులపాలెం: రాష్ట్ర వైసిపి అధినేత, జన నాయకుడు జగన్మోహనరెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర తూర్పుగోదావరి జిల్లాలో నేడు అడుగిడుతున్న సందర్భముగా మద్దతు తెలియజేస్తూ వైసిపి మండల విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత చిర్ల రాము, దొమ్మేటి అర్జునరావు, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మలు మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 14 గ్రామాల మీదుగా భారీగా బైక్‌లపై ర్యాలీగా జగన్ పాదయాత్ర విజయవంతం కావాలంటూ నినాదాలు చేస్తూ తమ మద్దతును తెలిపారు. దేవరపల్లి, రావులపాడు, లక్ష్మీపోలవరం గ్రామాల్లో పార్టీ సమావేశాలు నిర్వహించారు. దేవరపల్లిలో గ్రామ పార్టీ నాయకులు దొమ్మేటి అర్జునరావు, కుడుపూడి నాగరాజు, గన్నవరపు వెంకటరావు ఆధ్వర్యంలో, రావులపాడులో పెచ్చెట్టి వెంకటరావు, నెక్కంటి నాగార్జున, చాగంటి సత్యనారాయణల ఆధ్వర్యంలో లక్ష్మీ పోలవరంలో రాంపండు, కప్పల నాగేశ్వరరావు, దంగేటి మాణిక్యాలరావు, పులుగుర్త రామారావు, దంగేటి ప్రకాశరావుల ఆధ్వర్యంలో పార్టీ సమావేశాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రామ నాయకులు, మండల కమిటీలు, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జిల్లా ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్, మన్యం భాను, ఎంపిటిసి బొక్కా భారతి, వార్డు మెంబర్లు, చిర్ల రామభద్రారెడ్డి, కృష్ణంరాజు, యువజన విభాగ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కొవ్వూరి సుధాకరరెడ్డి, మోహనరెడ్డి, పార్టీ కార్యకర్తలు, యువకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ప్రభుత్వ తీరుపై ముద్రగడ పద్మనాభం ఫైర్



కాకినాడ:అమరావతి భూములను సింగపూర్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిసింది చంద్రబాబు తన తాత, తండ్రి ఆస్తులన్నట్టు భావించి రైతుల భూములను దానం చేస్తున్నట్టుగా ఉంది, చరిత్రలో జూన్ 7 చీకటి రోజుగా భావించాలి ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి పరాయి పాలన నుంచి విముక్తి పొందాం సింగపూర్ పాలన నుంచి బయటపడేందుకు మరోసారి పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది నిత్యం ప్రజా పోరాటంలో ఉండే వామపక్షాలను కలుపుకుని పోరాటం చేస్తే పాల్గొనేందుకు నాలాంటి వాళ్లు ఎందరో సిద్ధంగా ఉన్నారు జగన్, పవన్, పాదయాత్ర, బస్ యాత్రలకు తాత్కాలిక బ్రేక్ ఇచ్చి ప్రజాసమస్యలపై అన్ని పార్టీలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి చర్చించాలని ప్రతీ నాయకుడు భార్య పిల్లల్లతో ఈ పోరాటంలో పాల్గొనాలని పేర్కొన్నారు

# నిధుల విడుదలలో తీవ్ర జాప్యం:
## సిఎం నారాయణ సామి

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవఎహరిస్తూ ఇవ్వవలసిన నిధుల విడుదలలో తీవ్ర జాప్యంచేస్తుందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణ సామి ఆరోపించారు. స్వియ వనరులు లేని పుదుచ్చేరికి కేంద్ర ప్రభుత్వం 70శాతం గ్రాంటు ఇవ్వవలసి ఉండగా దీనిని ధశలవారీగా 42 శాతానికి తగ్గించిందని నేడు అయితే కేవలం 27 శాతం మాత్రమే ఇస్తుందని అన్నారు. అన్ని రంగాలు ఆర్థిక సంక్షభాన్ని ఎదుర్కోంటున్నాయన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సఆరినికి సంబంధించి 7500 కోట్లు వార్శిక బడ్జెట్‌కు కేంద్ర అనుమతి మంజూరు చేయకపోవడంతో ఆసాధారణరీతిలో గత సోమవారం ప్రారంభమయిన బడ్జెట్ సమావేశాలు వాయిదా వేయవలసివచ్చిందన్నారు. ఈ నేపధ్యంలో ఢిల్లీ వెళ్ళి కేంద్ర హెూంశాఖ కార్యదర్శిని తాను కలువగా ఈ వారం ఆమోదిస్తామని చెప్పారాన్నారు.

కేంద్రం నుంచి ఆమోదం వచ్చేక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడతామన్నారు. బిజెపి యేతర రాష్ట్రాలన్ని నీట్ పరీక్షా రద్దుకోపం సుప్రీంకోర్టును ఆశ్రయించాలన్న ప్రతిపాదనకు మద్ధతు తెలిపారన్నారు. తమిళనాడు. పుదుచ్చేరి రాష్ట్రఆలల నీట్ వల్ల ఎందరో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు.

# జాతీయస్థాయి ఈత పోటీలకు ఇద్దరు ఎంపిక

యానాం : భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ (సాయి) శిక్షణా కేంద్రం ద్వారా ఈతలో శిక్షణ పొందుతున్న పడాల సోనిక, దోనిక అనే సోదరీమణులు పూనేలో జరుగుతున్న జాతీయ స్థాయి ఈతపోటీలకు ఎంపిక అయ్యారు. గత నెల 28 29 తేదీలలో పుదుచ్చేరిలో జరిగిన ఈత పోటీలలో స్వర్ణ పతకాలు సాధించిన వీరిద్దరు ఈత కొలనలో కనభరిచిన ప్రతిభ ఆదారంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఆ బాలికల తండ్రి గోపాలం తెలిపారు. కేరళాలలోని త్రివేంద్రంలో ఈత శిక్షణ ఇస్తున్న యానాం కోచ్ ఉదయ్ కుమార్ తమ కుమార్తెల పోటీలకు ఎంపిక అయిన విషయాన్ని తెలియజేశారన్నారు. పూణేలో ఈ నెల 24 నుంచి 29 వరకు జాతీయ స్థాయి ఈతపోటీలు జరుగుతాయని సోనిక 200 మీటర్లు ఫ్రీస్టైల్, ధోనిక 50 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాలలో పోటీలకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.

## జాతీయ పోటీలకు డ్రీమ్స్ విద్యార్థుల ఎంపిక

యానాం : పూణేలో ఈ నెల 24 నుండి 29 వరకు జరగబోవు 45వ జూనియర్ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలకు డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ నల్లం రంగనాయకులు తెలిపారు. డ్రీమ్స్ ఫౌండేషన్ స్కూల్ నుండి డి. వెంకట రుషి సాయినాద్, ఎన్.పి. పూజిత, ఎన్.ఆర్. మోహన్ కుమార్, స్విమింగ్ విభాగంలో ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థులను తర్ఫీదుఇస్తున్న కోచ్ ఉదయ్‌కుమార్, ప్రోత్సహిస్తున్న అత్తిలి వెంకటరమణలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పెద్దాపురం తహశీల్దార్‌గా జి. బాలసుబ్రమణ్యం

పెద్దాపురం : పెద్దాపురం తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు జి. బాలసుబ్రమణ్యం తెలిపారు. కాకినాడ ఆర్బన్ లో ఇంతవరకు తహశీల్దార్‌గా పదవీబాధ్యతలు నిర్వహించిన ఆయన బదిలీపై పెద్దాపురం తహశీల్దార్‌గా పదవీబాధ్యతలు స్వీక రించినట్లు తెలిపారు. ఇంతవరకు పదకొండు సంవత్సరాలు తహశీల్దార్‌గా వివిధ ప్రాంతాలలో పరిచేసిన అనుభవం ఉన్నట్లు తెలిపారు.

## డివిజన్ స్థాయి క్రైం మీటింగు

పెద్దాపురం : డివిజన్‌స్థాయి క్రైం మీటింగ్ పెద్దాపురం డి.ఎస్.పి. కార్యాలయంలో డిఎస్‌పి సిహెచ్ రామారావు అధ్యక్షతన నిర్వహించబడినది ఈ సమావేశంలో డివిజన్ స్థాయి శాంతి భద్రతలు, నేర చర్యలు, నివారణాచర్యలు, ఎస్సీ,ఎస్టీ కేసులు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు ట్రాఫిక్ సమస్యలు మొదలగు అనేక విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఆరుగురు సిఐలు, 14 మంది ఎస్ఐలు సిబ్బంది పాల్గొనినట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ బీచ్‌లో స్నానానికి వెళ్లి ఇద్దరు మహిళలు మృతి

కాకినాడ:కాకినాడ వాకలపూడి ఎన్టీఆర్ బీచ్‌లో విషాదం చోటు చేసుకుంది సముద్ర స్నానానికి దిగి ఇద్దరు మహిళలు మృతి చెందారు మృతులు సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామ వాస్తవ్యులుగా గుర్తించారు మృతదేహాలను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దీనిపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

## ఘనంగా అంబేద్కర్ సేవా సమితి వార్షికోత్సవం

అమలాపురం : సోమవారం ఉదయం 10 గంటలకు అమలాపురంలో హరి మనో వికాస కేంద్రం మరియు బాదసదనమ్ హాస్టల్స్‌లో అంబేద్కర్ సేవా సమితి 10వ వార్షికోత్సవం సందర్భంగా 10 కేజీల కేక్‌ను కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం 25 కేజీల బియ్యాన్ని హరి మనో వికాస కేంద్రానికి వితరణ చేసారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ సేవా సమితిలో అన్ని కులాల వారు, మతాల వారు సభ్యులుగా ఉన్నారన్నారు. సేవా సమితి ద్వారా మున్ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా పోరాటాలు కూడా అంబేద్కర్ సేవా సమితి ద్వారా చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు సంసాని వెంకట రత్నకుమార్, చెదళ్ళ పురుషోత్తం, పట్నాల వెంకట రమణ మల్లిఖార్జునరావు, యనమదల కరుణాకర్, మెరమళ్ళ గంగాధర్, హాస్టల్ సిబ్బంది, మనో వికాస కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# యోగా పోటీలో బంగారు పతకాలు

యానాం : యానాం స్థానిక ఎర్రాగార్డెన్స్‌లో పిరిమెడ్ జ్ఞానమందిరంలో గల వైసిటి యోగా సెంటర్ ద్వారా శిక్షణ పొందిన యానాంకు చెందిన 6 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలు, స్టూడెంట్స్ ఒలింపిక్ ఆసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి వారిచే నిర్వహించ బడిన ఐదవ స్టూడెంట్స్ ఒలింపిక్ డిస్ట్రిక్ట్ యోగా సెలక్షన్స్ 2018-19కి చెందిన యోగా పోటీలలో బంగారు పతకాలు సాధించారు. బంగారు పతక గ్రహీతులు పేర్ని కౌసిక్, డేగల లహరి, విధిశ్రీ, హరిణి, శ్రీమనోజ్ఞ, సిల్వర్ పతకాలు బి. అభిరాం, ఎం. వెంకటేశ్వరి, వి. వెంకటరెడ్డి, ప్రియంకా, కాళ్ల హరిణి, బి. విజయ్, ఎస్ శబ్దా, వీరు యోగా గురువు పి. ఆదినారాయణ ద్వారా శిక్షణ పొందియున్నారు. వీరిని వైసిటి కానవరం బ్రాంచి నిర్వాహకులు సెక్రటీ ఎంవిజిఎస్ శర్మ, యానాం యోగా సెంటర్ కార్యదర్శి కె. సూర్యనారాయణలు అభినందించారు. నాల్గవ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా వైఎస్ఆర్ ఇంటర్ నేషనల్ ఇండోర్ స్టేడియంలో మాస్ యోగా జూన్ 21 వ తేదీన నిర్వహించబడుతుంది. ఔత్సాహికులు శిక్షణ కొరకు పిరిమిడ్ జ్ఞాన్ మందిరం యందు ఉదయం, సాయంత్రం కూడ శిక్షణ పొందవచ్చున్నారు.

# నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆకుల



కాకినాడః అఖిలభారత కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు ఆకుల వెంకటరమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ కేంద్ర మంత్రి డా.ఎంఎం. పళ్ళంరాజు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ మాజీ ఎమెల్సీ గిడుగు రుద్రరాజు, బిసీసెల్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు తదితర నాయకుల ఆనందోత్సాహాల మధ్య జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆకులవెంకటరమణ మాట్లాడుతూ పార్టీ అదిష్టానం తనపై పెట్టిన గురుతర బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని అన్నారు. సీనియర్ నాయకుల సూచనలతో అందరు కార్యకర్తలను కలుపుకొని ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి రాబోయే సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. దీర్ఘకాలంగా పార్టీని నమ్ముకొని ఉన్న తనకు నగర అధ్యక్ష పదవిని ఇచ్చి సముచిత రీతిన గౌరవించారని ఆనందం వ్యక్తం చేసారు. తన ఉన్నతికి కారకులైన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ



అమలాపురం : కోనసీమ పవర్, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమలాపురం హెల్త్ ఫిట్‌నెస్ జిమ్ ప్రాంగణంలో వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్- 2018 పోటీలను నిర్వహించారు. జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వెయిట్ లిఫ్టింగ్ 56, 62, 69, 77 కేజీల విభాగంలో, పవర్ లిఫ్టింగ్ 59, 66, 74, 83 కేజీల విభాగంలో పోటీలు జరిగాయి.

ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన డి.రామకృష్ణ, వి.విన్ను, చీకురుమెల్లి కిరణ్‌కుమార్, జిఎస్ఎన్. మూర్తి, ఎం.వీరేంద్ర, కె.దొరబాబు, ఎం.వెంకట స్వామి, యోదన్‌కుమార్, కెఎస్‌వి.ప్రసాద్‌లకు మెమోంటోలు అందజేశారు.

పోటీలో పాల్గొన్న క్రీడాకారులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. అసోసియేషన్ సెక్రటరీ వంటెద్దు వెంకన్నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులకు ఇటువంటి పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించడంలో అసోసి యేషన్ ముందుంటుందన్నారు.

పోటీలో గెలుపొందిన విజేతలను పలువురు అభినందించారు. న్యాయనిర్ణేతలుగా ఎస్‌కెబిఆర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దొమ్మేటి వెంకట రమణ, మట్టపర్తి వెంకట సముద్రం, పవర్‌లిఫ్టర్ చిక్కం రాజబాబు, కరాటం రవిసుధీర్ పాల్గొన్నారు. యనమల పద్మరాజు, ఆశెట్టి ఆదిబాబు, ఆర్.భీమరాజు, పితాని మునేశ్వరరావు, కొత్తలంక సుధీర్, జిమ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకల పెంపకందారులకు రూ. 250 కోట్ల ఎన్.సి.డి.సి.ఋణాలు

**- గొర్రెలు, మేకల అభివృద్ధి ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ వై.నాగేశ్వర యాదవ్**



విశాఖపట్నం : రాష్ట్రంలోని గొర్రెలు, మేకల పెంపకందారులకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్.సి.డి.సి) ద్వారా 275 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, దీనిలో మన రాష్ట్రానికి రూ.60 కోట్లు 13 జిల్లాల్లో ఋణాలు విడుదల చేస్తున్నట్లు గొర్రెలు, మేకల అభివృద్ధి రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ వై.నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం నగరంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎన్.సి.డి.సి. ఋణాల్లో 20% శాతం సబ్సిడీ, లబ్ధిదారుని వాటా కింద 20% కట్టాల్సివుంటుందన్నారు. మిగతా 60 శాతం పెంపకందారుల జిల్లా యూనియన్ల ద్వారా ఋణాలు అందిస్తున్నామన్నారు. లబ్ధిదారులు పావలా వడ్డీ మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, మిగతాది రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. దీంతో గొర్రెలు, మేకలు పెంపకందారులకు మహర్దశ పడుతుందని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దీనిలో భాగంగా 20 గొర్రెలు, ఒక పొట్టేలుకి రూ.1 లక్ష ఋణం, 50 గొర్రెలు, 2 పొట్టేళ్లకు రూ.5 లక్షలు, వంద గొర్రెలు, 25 పొట్టేళ్లకు 50 లక్షలు యూనిట్లు బ్యాంకులకు సంబంధం లేకుండా జిల్లా యూనియన్ల ద్వారా ఈ ఋణాలను అందజేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలనుంచి బిసి కమ్యూనిటీలో అధ్వాన్నంగా ఉన్న గొర్రెల కమ్యూనిటీని గొర్రెల కాపలదారుల సంఘాలను విస్మరించారని టిడిపి ప్రభుత్వ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీరికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకురావడానికి ఈ ఋణాలు ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేశారన్నారు. గత కొన్ని సంవత్సరాలనుంచి గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార ఫెడరేషన్ అధ్యక్షుడిని నియమించి, వీరి అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రేపు అన్ని జిల్లాలకు ఎన్‌సిడిసి షీప్ నిష్పత్తిని ప్రకారం అక్కడున్న గొర్రెలు పెంపకందారుల జనాభా సంఖ్యను బట్టి వారి వారి యూనియన్ అకౌంట్లలో వేసి ప్రాజెక్ట్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. మమ్ములను గుర్తించుకొని ఈ అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్కీమ్ అందరికీ ఉపయోగకరంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనేక కష్టాల్లో ఉన్న గొర్రెలు, కాపలదారుల కష్టాలు తీరేలా గడ్డి, మేక, పచ్చికబయల్లు ప్రకృతి వైపరీత్యాలు, రైజింగ్ ల్యాండ్స్, ప్రమాదాల వలన ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికిగాను ప్రతి 10వేల జీవాలు ఎక్కడైతే ఉన్నాయో వారి కమ్యూనిటీనుంచి 10వ తరగతి పాసైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చి సంతతి అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. డా॥ నర్రా వెంకటరమణ మాట్లాడుతూ స్వతంత్ర్యం అనంతరం గొర్రెలు, మేకల పెంపకందారుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వాలు చేయనిది టిడిపి ప్రభుత్వం చేస్తోందని, ఎన్.సి.డి.సి. ఇచ్చే ఋణాల ద్వారా వీరి జీవన విధానం, స్థితిగతులు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గొర్రెలు, మేకలకు రూ.2.50కోట్లు ఉచిత ఇన్సూరెన్స్ కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపి ఇది మంచి పరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా గొర్రెలు పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ గంటా శ్రీరామ్ అధ్యక్షత వహించారు. తూర్పు గోదావరి చైర్మన్ ఆర్.సత్తిబాబు, ప్రముఖ టిడిపి లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు డా॥ నర్రా వెంకటరమణ, ప్రముఖ వైద్యురాలు నీలం శారద, చైర్మన్ బమ్మిడి అప్పలనాయుడు, గోకిల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 'ఫిట్జి' విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఫిట్జీ వైజాగ్ బ్రాంచి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వి. రిత్విక్(577వ ర్యాంకు), ఆయుషి విద్యాంత (643), బి.వి. కార్తిక్ (762), జిఎస్ బాలాజి (940), కె. శ్రీవాత్సవ (1014), వి. పరిమళ వర్ధన్ (1393), బి. జలేంద్ (1603), ఆరిత్రోషోమ్(1676) ర్యాంకులతో సత్తా చాటినట్లు సెంటర్ హెడ్ బి. గురునాథ్ తెలిపారు.

ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో విజేతలను అభినందించారు. ఫిట్జి వైజాగ్ బ్రాంచికి చెందిన 75 మంది విద్యార్థులు వివిధ ఐఐటిలలో ప్రవేశం పొందడానికి అర్హత సాధించారని గురునాథ్ తెలిపారు.

# ప్రభుత్వ వసతి గృహోల్లో చేరేందుకు అవకాశం

ఏఎస్‌డబ్ల్యూఒ సత్యనారాయణ



నర్సీపట్నం : ప్రభుత్వ వసతి గృహోల్లో చేరేందుకు సంబంధిత హెచ్‌డబ్ల్యూఒలను సంప్రదించాలని నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఒ టి. సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం చదువుతో పాటు వసతి, బోజనం ఉచితంగా ఉంటుందన్నారు. నర్సీపట్నం సాంఘిక సంక్షేమ బాలుర ఆనందనిలయం, పెదబడ్డేపల్లి ఖాళీలు 30, 3నుండి 9వతరగతి విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బిసి, ఒసి ఏ కులం వారైన తల్లి లేక తండ్రి లేనివారు లేదా ఇద్దరు లేనివారు అర్హులన్నారు. 9618788633 నెంబరుకు సంప్రదించాలన్నారు. నర్సీపట్నం బాలుర వసతి గృహం నందు 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఖాలీలు-35 ఎస్సీలు మాత్రమే అర్హులన్నారు.

హెచ్‌డబ్ల్యూఒ జె.ఆర్.సత్యనారాయణ(9849546754) సంప్రదించాలని, నర్సీపట్నం బాలికల వసతి గృహం నందు 28 ఖాళీలున్నాయని, ఎస్సీలకు మాత్రమే నని, 3నుండి 10 తరగతి విద్యార్థులు అర్హులని, ఎం.నాగలక్ష్మి (8985184418), వేములపూడి బాలుర వసతి గృహంలో 35 మంది ఎస్సీ, 2 ఒసి, 6 నుండి 10 తరగతి వరకు మడ్డు అప్పారావు(9000381684) సంప్రదించాలన్నారు. కొత్తకోట బాలుర వసతి గృహంలో 28 మంది ఖాళీలు ఉండగా, 6 నుండి 10వ తరగతి వరకు, ఎ.గోవిందం (9666763953), గొలుగొండ బాలుర వసతి గృహం 38 ఖాళీలు 6 నుండి 10 తరగతుల ఎస్సీ విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఆర్.బాపునాయుడు (9492820836), నాతవరం బాలుర వసతి గృహం ఖాళీలు 35 6నుండి 10 ఎస్సీ విద్యార్థులు అర్హులు. ఎం.రాజేశ్వరరావు (94413 42390), నాతవరం బాలికల వసతి గృహం 21 ఖాళీలుండగా 3 నుండి 10వ తరగతి వరకు అర్హులు ఎ.సునీత (964180 7020), చమ్మచింత బాలుర వసతి గఅహం నందు 32ఖాళీలున్నాయని, 3 నుండి 8వ తరగతి వరకు ఎస్సీ విద్యార్థులు అర్హులు ఆర్.శివ (.97016 50611) అదేవిధంగా మెట్రిక్ ఆనంతర చదువులకు ఇంటర్, డిగ్రీ, వఅత్తి విద్యా కోర్సు చదివే బాలురకు బాలికలకు. విడి విడిగా ప్రభుత్వ కళాశాలలు నర్సీపట్నం నందు ఉచిత వసతి బోజనం కల్పించబడుతుందన్నారు.

ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ, బిసి, బిఇసి విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరన్నారు. దీనికి బాలురకు 9949295518, బాలికలు 8985184418 లేదా కార్యాలయం 9618788633 సంప్రదించాలన్నారు.

# (నాసా-ఏమ్స్)లో శ్రీ చైతన్య ప్రపంచ రికార్డు



విశాఖపట్నం: (నాసా-ఏమ్స్) స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్- 2018లో శ్రీ చైతన్య ప్రపంచ రికార్డు సాధించిందని శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీమ వెల్లడించారు. లాస్ ఏంజెల్స్‌లో నిర్వహించిన ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్‌లో మొత్తం 20 దేశాలు నుంచి 480 మంది విద్యార్థులు పాల్గొనగా, మన దేశం నుంచి 125 మంది పాల్గొన్నారని, వారిలో 105 మంది శ్రీ చైతన్య విద్యార్థులని, ఒక్క విశాఖపట్నం నుండే 12మంది విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. ఈ కాంటెస్ట్‌లో వరల్డ్ 1,2,3 బహుమతులతో పాటు అత్యధిక విన్నింగ్ ప్రాజెక్టులను తమ విద్యార్థులు కైవసం చేసుకుని వరుసగా ఐదోసారి శ్రీ చైతన్యను వరల్డ్ ఛాంపియన్‌గా నిలిపారని చెప్పారు.

ఈ నాసా కాంటెస్ట్‌లో విశాఖపట్నం జోన్ నుండి 44 ప్రాజెక్టులు నాసా ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్‌కి సెలెక్ట్ అయ్యాయని, వీటిలో ముఖ్యంగా విహంగా ప్రాజెక్టుకు ప్రపంచ ద్వితీయ స్థానం, మై స్పెలెండిడ్ హౌస్ ఇన్ స్పేస్ ప్రాజెక్టుకు హానరబుల్ లిటరరీ మెన్షన్, ఎన్‌ఓఎస్‌టిఓసి ప్రాజెక్టుకు హానరబుల్ మెన్షన్ అవార్డులు సాధించాయి.

విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గొప్ప శాస్త్రవేత్తలుగా అవతరించాలని మరియు మానవాళికి మరిన్ని సేవలు అందించాలని శ్రీ చైతన్య ఉత్తరాంధ్రా ఎజిఎం ఎం.వి.సురేష్ ఆకాంక్షించారు. శ్రీ చైతన్య స్కూల్స్‌ను మరియు విశాఖనగర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి పెంచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డా.బి.ఎస్.రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పవన్‌కుమార్, సాయి విశ్వేశ్వరరావు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టైలర్ కొడుకు జేఈఈలో నేషనల్ స్థాయిలో ఐదవ ర్యాంకు




జేఈఈలో ర్యాంకుసాధించిన శివకృష్ణ మనోహర్ తల్లిదండ్రులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ రమేష్‌బాబు

కొయ్యూరు : పొట్టకూటి కోసం టైలరింగ్ వృత్తిలో స్థిరపడిన రాజేంద్రపాలెంకు చెందిన మావూరి నాగేశ్వరరావు, పద్మావతి దంపతుల ఇంట విద్యాకుసుమం విరిసింది. వీరి ఒక్కగానొక్క కొడుకు శివకృష్ణ మనోహర్ ఫిక్ జేఈఈలో(విజయవాడ) నేషనల్ స్థాయిలో ఐదవ ర్యాంకు సాధించి తల్లిదండ్రులు పడిన శ్రమకు తగిన ఫలితం చూపించాడు. రాజేంద్రపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదివిన శివకృష్ణ మనోహర్ నవోదయ పరీక్షలో ఓపన్ కేటగిరిలో సీటు సాధించి కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయంలో 10 తరగతి 10/10 మార్కులతో పూర్తి చేశాడు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయవాడలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయిలో ఫార్చునేట్ పార్టీఉ పార్టీ సిగ్నీ కళాశాలలో ఉచిత విద్యాబ్యాసంకు సీటును పొందాడు. అనంతరం ముంబాయిలో ఐఐటి కంప్యూటర్ సెన్సులో కృతనిశ్చయంతో జేఈఈ ఎంట్రన్స్‌కు హాజరై ఆలిండియాలో 5వ ర్యాంకు ఓబిసి కేటగిరి, సౌత్ ఇండియాలో ఫస్ట్ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విజయవాడ నుండి శివరామకృష్ణ మనోహర్ ఫోన్‌లో మాట్లాడుతూ ర్యాంకు సాధనకు రోజుకు అధ్యాపకులు సూచన సలహాలతో 18 గంటలు శ్రమపడి చదివినట్లుగా తెలిపాడు. అలాగే తల్లిదండ్రులు నాగేశ్వరరావు, పద్మావతి మాట్లాడుతూ మా శ్రమకు తగిన ఫలితం లభించిందని, అయితే ఇంతటి ఘనమైన పురస్కారం అందించినందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తల్లిదండ్రులు నాగేశ్వరరావు, పద్మావతి రాజేంద్రపాలెంలో కొన్నిద దశాబ్దాల క్రితంపొట్టచేత పట్టుకొని వచ్చి టైలరింగ్ వృత్తితో జీవనోపాధి చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు మొదటి సంతానమైన మణిజ్యోతి విద్యలో చురుగ్గా ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబ్యాసం చేసి ప్రస్తుతం ఆంధ్రా యూనివర్శిటీలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చేస్తుంది. మనోహర్ చిన్నతనం నుండి చదరంగంపై ఆసక్తి కనపర్చేవాడు. రాజేంద్రపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి జాయిన్ అయిన నాటి నుంచి చదరంగంతో పాటు విద్యలోనూ చురుగ్గా వ్యవహరించడంతో అప్పటి ఉపాధ్యాయుడు చైతన్యబాబు శివకృష్ణ మనోహర్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపి ఐదవ తరగతి అనంతరం చదువపై మరలింది.

అదే కొనసాగిస్తూ నేడు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చేందుకు ఉపయోగపడింది.

శివకృష్ణ మనోహర్ జేఈఈలో అత్యంత ర్యాంకు సాధించడంతో స్థానికంగా పలువురు అభినందనలు తెలిపారు.

## హోంగార్డు కుమారుడిని అభినందిస్తున్న మంత్రి



విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయంలో హోంగార్డుగా పని చేస్తున్న ఎం.రాంబాబు కుమారుడు విజయ్ ప్రభుత్వ పాఠశాలలో చదివి 10/10 జిపిఎ సాధించడంతో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. మంత్రితో పాటు ఎంపిపి సుకల రమ ణమ్మ, ఎంఇఒ సాయి శైలజ, సిఐ సింహాద్రి నాయుడు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డిజి.నాధ్‌లు అభినందిం చారు. ఇలాగే బాగా చదివి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.



**విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పేదలకు త్వరలోనే ఇళ్ల పట్టాలు అందిస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రకటించారు. స్వంత ఇంటి కోసం ఇళ్ల పట్టాల కోసం వారంతా ఎదురుచూస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చా రామరెడ్డి, 26వవార్డు ప్రసాద్ గార్డెన్స్‌కు చెందిన మహిళలు వున్నారు.**

## నేటి నుంచి రంజాన్ తోఫా అందజేత

కొయ్యూరు : నేటి నుంచి ముస్లింలకు రంజాన్ తోఫా 34 మందికి అందజేస్తామని తహశీల్దార్ రమాదేవి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజేంద్రపాలెంఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, జెడ్‌పిటిసి శ్రీరామ్మూర్తి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. గోధుమపిండి 5 కేజీలు, సేమియా 1కేజి, పంచదార 2కేజీలు, నెయ్యి 100 గ్రాములు అందజేయనున్నట్లు తెలిపారు.

## నేడు బోడకొండమ్మ జాతర

నాతవరం : ఈ నెల 12వ తేదీ మంగళవారం మండలంలోని మన్యపురట్ల గ్రామంలో బోడకొండమ్మ జాతర ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు. వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా సోమ, మంగళవారాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గనాల్సిందిగా కోరారు.



**విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐఐటి విద్యార్థులకు ఉచితంగా టెక్స్ట్ పుస్తకాలు అందజేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రకటించారు. 15వవార్డు ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, బుచ్చా రామరెడ్డి, డాక్టర్ విల్లూరి చక్రవర్తి, వినయ్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.**

# నేటి నుంచి బడి పిలుస్తోంది - విద్యా వారోత్సవాలు



దేవరాపల్లి : పాఠశాల విద్య ,రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో ఈ నెల 12 నుంచి 20 వ తేది వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడి పిలుస్తోంది -విద్యా వారోత్సవాలు నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి సి హెచ్ .రవీంద్ర బాబు పిలుపు నిచ్చారు .స్థానిక విద్యాశాఖ కార్యలయంలో సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సంబర్భంగా అయన మాట్లడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు పాఠశాల యాజమాన్య కమిటీ సహకారంతో కార్యక్రమలు నిర్వహించాలన్నారు ,1 నుంచి 5 తరగతి పిల్లలకు నేర్పాల్సిన అంశాలను వివరించారు.

.పిల్లలు బడి కి రావడాన్ని ,సదువుకోవడాన్ని ఉపాధ్యాయులు ముందస్తు ప్రణాళికతో కావలిసిన వనరులు సిద్ధం చేసుకుని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో సి అర్ పి లు ఈశ్వరరావు ,రమణ ,గంగాధర్ ,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

## ఐదు రోజులు రిమాండు విధించిన కోర్టు



దేవరాపల్లి : మునుపెన్నడూ లేని విధంగా పేకాట రాయుళ్లకు చోడవరం కోర్టు రిమాండు విధించింది .ఈ సంచలన తీర్పుతో పేకాట రాయుళ్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి ,స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రం దేవరాపల్లిలో ఈ నెల 4 న రైవాడ అతిథి గ్రుహం వెనుక పేకాట ఆడుతుండగా ఏ ఎస్ ఐ దేముడు నాయుడు తన సిబ్బందితో దాడి చూసి ఆరుగురిని పట్టుకున్నారు .వీరిలో దేవరాపల్లికి చెందిన పోతల కన్నయ్య (55 )భీమసింగి బుజ్జి (31 )సిమ్మ గంగరాజు (38 )రావాడ అప్పల నాయుడు (40 )కింతాడ దాసు (36 )దమ్ము ఈశ్వరరావు (30 )ఉన్నారు .వీరిని చోడవరం కోర్టుకు సోమవారం పోలీసులు తరలించారు .దీనితో పేకాట రాయుళ్లకు ఐదు రోజులు పాటు రిమాండు విధించి నట్టు ఎస్ఐపి. నరసింహమూర్తి తెలిపారు.

# చంద్రన్నబీమా తక్షణ సాయం అందజేత



చంద్రన్న బీమా అందజేస్తున్న ఎంపీపీ

నర్సీపట్నం: నర్సీపట్నం మండలం ధర్మ సాగరం గ్రామానికి చెందిన జీరెడ్డి పెంటయ్య జీవనోపాధి నిమిత్తము చిత్తూరు జిల్లా పుత్తూరు మండలం ఆనంపట్టు గ్రామంకు కూలీ పనికి వెళ్లాడు. అక్కడ కాలక అత్యాలు తీసుకుని వెళుతూ ప్రమాదవశాత్తు ప్రక్కన ఉన్న నీటి గుంటలో పడి మృతి చెందాడు. ఈ మేరకు సోమవారం ధర్మసాగరం మృతుని భార్య సూర్యకుమారికి రూ.5వేల చంద్రన్న భీమా తక్షణ సాయం నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ చేతుల మీదగా అందజేశారు. వీరితోపాటు భీమమిత్ర మమత గ్రామస్థులు పాల్గొన్నారు.

# జన్మదినరోజున నిరాహార దీక్ష

అనకాపల్లి ఎంపీ




అనకాపల్లి : ఈనెల 12 న తన పుట్టిన రోజును నిరాహార దీక్షగా మార్చి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనకాపల్లి నెహ్రుచౌక్ జంక్షన్‌లో ఆందోళనా కార్యక్రమం చేపడతానని, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రకటించారు. కేంద్రం, రాష్టానికి చేసిన అన్యాయానికి మోసానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు ఈ దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంఘా ఎన్నికల నుండి జరిగిన పరిణామాలను ప్రజలకు వివరిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## 78వ రోజుకు చేరిన రిలే నిరసన

యలమంచిలి రూరల్ : ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ యలమంచిలి టీడీపీ అధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం 78వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరంలో ఐదో వార్డుకు చెందిన తెరుపుపల్లి గ్రామ టీడీపీ నాయకులు పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, ఆడారి శ్రీధర్, కౌన్సిలర్ బడ్డేటి చంద్రరావు, నేతలు మళ్ల జగన్, పిల్లా గంగాధర్, దాడిశెట్టి పైడియ్య, కోరుకొండ వెంకటరమణ, పిల్లా సత్యనారాయణ, బండి నలమారి తదితరులంతా పాల్గొన్నారు.

## నేడు సింహాచలంలో శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవం



సింహాచలంః స్థానిక శ్రీ సింహాద్రి అప్పన్న సోదరి, పంచగ్రామాల ప్రజల ఆరాధ్య దేవత , సింహాచల గ్రామ దేవత అయినటువంటి శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ మహోత్సవం నేడే గాంధీ నగర్‌లో గల సతకంపట్టు గుడి దగ్గర మరియు గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర గల అమ్మవారి గుడి దగ్గర అందంగా ముస్తాబుచేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం అన్నీ ఏర్పాట్లు చేశారు. పండగ సాయంత్రం భారీ వినోదకార్యక్రమాలు అన్ని రాజకీయ పార్టీలు ఏర్పాటు చేశాయి. పండగ పురస్కరించుకుని ఊరంతా ఫ్లెక్సీలతో నాయకులు నింపేశారు. ప్రధాన వీధులన్నీ విద్యుద్దీపాలంకారణాలతో నిండిపోయాయి. పొలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. సాయంత్రం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవస్థానం తరపున తొలేళ్లు పండగ సొమవారంనాడు పుష్కరిణి సత్రంలో బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మీద సింహాచలం అంతా సందడిగా మారింది.

## బంగాళాఖాతంపై అల్పపీడనం..



హైదరాబాద్ : రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయని, రానున్న 24 గంటల్లో పలుచోట్ల ఓ మోస్తారు నుంచి భారీవర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రుతుపవనాల ప్రభావంతో ఆదివారం పలుచోట్ల వర్షాలు కురిశాయి. జుక్కల్‌లో అత్యధికంగా 7.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవగా, జనగామలో 6.2 సెం.మీ, నిజామాబాద్‌లోని కోటగిరిలో 4.7 సెం.మీ, మోర్తాడ్‌లో 4.5 సె.మీల వర్షం కురిసింది.

మరోవైపు తొలకరి వర్షం ఎట్టకేలకు గ్రేటర్ హైదరాబాద్‌ను పలుకరించింది. భానుడి ప్రతాపంతో ఉక్కిరిబిక్కిరైన నగర ప్రజలు వరుణుడి రాకతో పులకరించిపోయారు. రానున్న 24 గంటల్లో గ్రేటర్‌లోని పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం, మరికొన్ని చోట్ల తేలికపాటి జల్లులు కురిసే అవకాశమున్నదని అధికారులు తెలిపారు.

మరోవైపు ఏపీ-ఒడిశా మధ్య బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడింది. రానున్న 48 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశమున్నదని వాతావరణ విభాగం పేర్కొన్నది.

## అతిరాస కులానికి కార్పొరేషన్ చేస్తాం

■ అతిరాస కులస్తులతో ఆత్మీయ సమ్మేళనం

■ వైఎస్ జగన్



నందమూరు (పశ్చిమ గోదావరి) : అధికారంలోకి వస్తే అతిరాస కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. 186వ రోజు ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆయన సోమవారం అతిరాస కులస్తులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డే తమను బీసీల్లో చేర్చారని ఈ సందర్భంగా అతిరాస కులస్థులు గుర్తు చేసుకున్నారు. వైఎస్‌ఆర్ చేసిన మేలును ఎప్పటికీ మరవమన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే తమ కష్టాలు తీరుతాయని ఆకాంక్షించారు. దేవుడి ఆశీర్వాదంతో తాము అధికారంలోకి వస్తే అతిరాస కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. చట్ట సభల్లో ప్రాతినిధ్యం లేని కులాలను గుర్తించి వారిని ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి చట్ట సభల్లోకి తీసుకొస్తామన్నారు.

### నేడు తూర్పు గోదావరి జిల్లాలోకి..

వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర మంగళవారం తూర్పుగోదావరి జిల్లాలోకి ప్రవేశిస్తుందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గత నెల 13న వైఎస్ జగన్ పాదయాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలోకి ప్రవేశించిందని, మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగుస్తుందన్నారు. ఆ వెంటనే రాజమండ్రి బ్రిడ్జి నుంచి తూర్పు గోదావరి జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. రాజమండ్రి బ్రిడ్జిపై జరిగే జననేత పాదయాత్రకు ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## 'పవన్‌కల్యాణ్ నిజాయితీపరుడు'

హైదరాబాద్: పోసాని కృష్ణమురళి.. ఈ పేరు తెలియని వాళ్లు తెలుగు రాష్ట్రాల్లో ఎవరూ ఉండరు. సినీ రచయితగా, నటుడిగా చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దూకుడు స్వభావం, ముక్కుసూటిగా మాట్లాడే పోసాని ఏం మాట్లాడినా సంచలనమే. చిత్ర పరిశ్రమ, రాజకీయాలపై తనదైన శైలిలో మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకోవడం ఆయన ప్రత్యేకత. తాజాగా ఆయన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను కొనియాడారు.

## ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా శ్రీధర్



సింహాచలం : స్థానిక ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్‌కి జాయింట్ సెక్రటరీగా సింహాచల వాసి, ఎన్ టీవీ రిపోర్టర్ కోయిల్ కందాడై శ్రీనివాస శ్రీధర్ ఎన్నికయ్యారు. జర్నలిస్టు గా 23 సంవత్సరాల నుంచి విశేష ప్రతిభ కనపర్చినందుకు గాను ఈ అవకాశం దక్కిందని, జర్నలిజంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొ న్నారని ప్రజలకు నాణ్యమైన, న్యాయమైన వార్తలు అందించటానికి అన్నివేళలా నావంతు కృషిచేశానని, ఈ అవకాశం కల్పించిన ప్రతివక్కరికి ధన్యావాదములు అని అన్నారు. మన జర్నలిస్టు సోదరులకు నా వంతుగా తప్పక సాయం చేస్తానని ఆయన తెలిపారు.






## ఎయిమ్స్‌లో చేరిన వాజ్‌పేయి



దిల్లీ: భాజపా సీనియర్ నేత, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని సోమవారం దిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో చేర్చారు. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగానే ఆయన ఎయిమ్స్‌లో చేరారని వైద్యులు చెప్పినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. ఎయిమ్స్ సంచాలకులు డా.రణ్‌దీప్ గులేరియా ఆధ్వర్యంలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా డా.గులేరియా వాజ్‌పేయికు వ్యక్తిగత ఫిజీషియన్‌గా ఉంటున్నారు.

అనారోగ్యంతో గత కొంతకాలంగా వాజ్‌పేయి ఇంటికే పరిమితమయ్యారు. భాజపాకు చెందిన ఎటువంటి కార్యక్రమాలకు ఆయన హాజరుకావడం లేదు. వాజ్‌పేయి ఎయిమ్స్‌లో చేరిన విషయాన్ని భాజపా ధ్రువీకరించింది. భాజపా నుంచి ప్రధాని అయిన తొలి వ్యక్తి వాజ్‌పేయి.

ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు

## శుభవార్త

10వ పీఆర్సీ ప్రకారం జీతభత్యాల నిర్ణయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని 5000 మంది తాత్కాలిక ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. నవంబర్ 25, 1993 ముందు నుంచి ఉండే తాత్కాలిక ఉద్యోగులకు పదవ పీఆర్సీ ప్రకారం జీతభత్యాలు అందించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి కాల్వ శ్రీనివాస్ ప్రకటన చేశారు. ఈ సిఫార్సులను కేబినెట్ ఆమోదం కోసం పంపిస్తున్నామని చెప్పారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై రూ.21కోట్ల భారం పడనుందని కాల్వ శ్రీనివాసులు తెలిపారు.








LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

# ఘనంగా ఇఫ్తార్ విందు






రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగం స్థానిక వుడా చిల్డ్రన్ ఎరినాలో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంటా శ్రీనివాసరావు, సిహెచ్. అయ్యన్నపాత్రుడుతో పాటు ఎమ్మెల్సీ మూర్తి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి. సృజన, జాయింట్‌కలెక్టర్-2 డా. ఎ. సిరి పలువురు ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవతోనే జీవితం సార్థకత

## కొలువుదీరిన లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ నూతన కార్యవర్గం

విశాఖపట్నం: లయన్స్‌క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ద ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్‌క్లబ్స్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం డాబాగార్డెన్స్ దరి సాయికృష్ణ ప్యారాడైజ్‌లో నిర్వహించినాము. 2018-19కుగాను లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ అధ్యక్షునిగా సిహెచ్. శ్రీరామమూర్తి, కార్యదర్శిగా పెంటపాటి కృష్ణ, కోశాధికారిగా చెన్నా కృష్ణమూర్తులు ఎన్నికయ్యారు. వీరిచేత లయన్ డి.వి.ఎస్.రాజు ప్రతిజ్ఞతో కూడిన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి.ఎస్.ఎస్.డి. వర్మ హాజరై జ్యోతిని వెలిగించి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన లయన్స్‌క్లబ్ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ సేవతోనే జీవితం సార్థకత అవుతుందని కనుక పేరును ఆశించాకుండా సేవా కార్యక్రమాన్ని చేపట్టి లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ శాఖను ఉత్తమ శాఖగా తీర్చిదిద్దాలన్నారు. విశాఖపట్నంలో నార్త్ ఈస్ట్ లయన్స్‌క్లబ్‌కు సేవాపరంగా ఓ ప్రత్యేక గుర్తింపు ఉన్నదని పేర్కొన్నారు. గౌరవ అతిథులుగా లయన్ జె. మోహన్‌రావు, లయన్ ఎ.సుబ్బారావు, లయన్ జి.ఇ.వి.నరసింహారాజు, ప్రత్యేక ఆహ్వానితులుగా లయన్ ఎన్.సుధాకర్‌రావు, లయన్ ఎన్.రామచంద్రరావు, లయన్ కె.ఎల్.వి.కృష్ణారావు, లయన్ డి.ఎస్.పి. రమణ, లయన్ పి.సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం 2017-18లో చక్కని సేవా కార్యక్రమాలను చేపట్టి ఉత్తమ సేవలందించిన పూర్వాధ్యక్షులు కె.గాంధీ, పూర్వ కార్యదర్శి టి.రమణగుప్త, పూర్వ కోశాధికారి కె.రాధలకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, లయన్ ఎస్.సోమరాజు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏయూ బోధనేతర ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల

- బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు 31లోగా దరఖాస్తు చేయాలి
- వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ.లో ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల విభాగంలో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి నియామక నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. 45 ఉద్యోగాలకు ఈ నెల 31వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అటెండర్, గార్డెనర్, మెస్ బాయ్, మెస్ మెయిడ్, సెక్యూరిటీ గార్డ్, పంప్ అటెంటర్ ఉద్యోగాలకు కనీస విద్యార్హాతను ఏడవ తరగతిగా నిర్ణయించామన్నారు. వీటికి ఏడవ తరగతి విద్యార్హత కలిగిన వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఇట్పటికే పదవ తరగతి విద్యార్హతతో దరఖాస్తు చేసిన వారు తమ ఏడవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికేట్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

దివ్యాంగులకు వయో పరిమితిని 18 నుంచి 52 సంవత్సరాలకు పొడిగించామన్నారు. ఈ మార్పులను గమనించి అర్హత కలిగిన వారు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం ఆంధ్రవిశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించారు.

# మోడల్ కోలనీ నిర్మాణం వెంటనే చేపట్టాలి



విశాఖపట్నం: భారీ హుదూద్ తుఫాన్ కారణంగా మాదాల పంచాయితీ, మెదర్‌సొల గ్రామం కొండచరియలు పడటంతో ఐదుగురు పిటిజి ఆదిమ జాతి గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని సిపిఎం మండల నాయకులు పి.రామన్న తదితరులు అధికారులకు ఫిర్యాదు చేశారు. హుదూద్ తుఫాన్ వలన మాదాల పంచాయితీలో గల గ్రామాలకు భారీ ప్రాణ నష్టం కలగటంతో రాష్ట్ర ప్రభుత్వం రెండు గ్రామాలైన దోమలజోరు, రత్తకండి గుర్తించింది. కొండచరియాలు విరిగిపడి ఊరురా మొత్తం నాశనమయ్యే పరిస్థితి వుందని రాష్ట్ర ప్రభుత్వమే మోడల్ కోలనీ ద్వారా మొత్తం 47 ఇళ్లులు నిర్మించాలని గుర్తించారు. మోడల్ కోలనీ నిర్మాణానికి బడ్జెట్ కూడా మంజూరు చేశారు. నిధులు చాలటం లేదని పునాదులు వరకు మాత్రమే త్రవ్వి వదిలేసారు. హుదూద్ వలన దెబ్బతిన్న ఇండ్లులు శిధిలావస్థలో చేరుకున్నాయి. అందువలన గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ముందస్తు చర్యలు చేపట్టి ఈ రెండు గ్రామాలను సురక్షిత ప్రాంతంలో ఉంచాలి. మోడల్ కోలనీ వెంటనే ఏర్పాటు చేయాలి.

వర్షకాలం మొదలైంది కావున గిరిజనుల ఇబ్బందులు గుర్తించి ప్రభుత్వం వారు తక్షణ చర్యలు చేపట్టి మోడల్ కోలనీ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గారికి సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేసింది. దీనికి కలెక్టర్ గారు స్పందిస్తూ సంబంధిత అధికారులను కోరారు. 10 రోజల్లో మోడల్ కోలనీ నిర్మాణం సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పి.రామన్న, దోమలజోరు గ్రామస్తులు పి.లింగన్న, రత్తకండి గ్రామస్తులు కె.అప్పన్న, ప్రజలు పాల్గొన్నారు.

# క్యాంటీన్ నిర్మాణ పనులు ప్రారంభం

## వీసీ నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ. ఇంజనీరింగ్ కళాశాలలో రూ. కోటి వ్యయంతో నిర్మించనున్న నూతన క్యాంటీన్ సముదాయానికి సోమవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు భూమిపూజ జరిపారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఐదువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన క్యాంటీన్‌ను నిర్మించనున్నారు. రూ కోటి వ్యయంతో నిర్మించే ఈ భవనంలో క్యాంటీన్‌కు అవసరమైన కిచెన్. డైనింగ్ హాల్, వెయిటింగ్ రూమ్ వంటివి సమకూర్చనున్నారు. నాలుగు నెలల కాలంలో దీని నిర్మాణం పూర్తిచేయాలని అధికారులు నిర్ణయించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, చీఫ్ ఇంజనీర్ ఎం.జి మాధవ బాబు, ఆచార్య వజీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కుంచమాంబ పున:విగ్రహా ప్రతిష్టా మహోత్సవం కరపత్రాల ఆవిష్కరణ



మాధవధార: శ్రీ మాధవ యువజన సమజం అధ్వర్యంలో శ్రీ కుంచమాంబ అమ్మవారి పున:విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఈ నెల 14వ తేది నుండి 16వ తేది వరకు 3 రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్ష, కార్యదర్శి భగవతి శ్రీరామమూర్తి, సనపల అప్పలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అవరణలో కరపత్రాల అవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాధవధార ప్రాంతంలో అతి పురతనమైన అలయంగా ప్రసిద్ధి చెందిందని అన్నారు. హిందు సంప్రదాయం ప్రకారం 3 రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విగ్రహం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మూల గోవిందరావు, సంతోషి రూప అర్థిక సహాయంతో చివరి రోజైన మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమం అలయ అర్చకులు దార్లపూడి సత్యనారాయణ, పొందూరు రామచంద్రశేఖర్ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ప్రజలందరు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనపల వరప్రసాద్, మూల గోవిందరావు, నంబాళ్ళ ఈశ్వరరావు, నంబాళ్ళ ఉదంతరావు, మెట్ట గంగధర్‌రావు, గొల్లపల్లి లక్ష్మణరావు, నంబాళ్ళ విశ్వేశ్వరరావు, నంబాళ్ళ సురేష్, కూన మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుపర్చండి


## మునిసిపల్ కార్మికులను నియమించండి

విశాఖపట్నం: 26వ వార్డు బాదిరెడ్డి సూర్యనారాయణ వీదిలో పారిశుధ్యం గత నెల రోజుల నుండి మున్సిపల్ సిబ్బంది చేయడం లేదని సిపిఎం జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు సోమవారం పేర్కొన్నారు. ఈ వీదిలో 3000 మంది ప్రజలు నివాశిస్తున్నారు. వీరంతా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. విపరీతంగా దోమలు పెరిగాయి. వీటివలన ప్రజులు జ్వరాల బారిన పడుతున్నారు. దుర్గందం బరించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛభారత్ పేరుకే వుంది. నగరం నడిబొడ్డులోనే పారిశుధ్యం జరగకపోతే ఇంకేం స్మార్ట్‌సిటీ. కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. లేకపోతే 26వ వార్డు ఆఫీస్ ముట్టడిస్తామని సిపిఎం జగదాంబ జోన్ కమిటీ హెచ్చరిస్తున్నది.

దీనికి సిపిఎం పార్టీ జగదాంబ జోన్ పూర్తిసహకారం ఇస్తుందని సిపిఎం జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, స్థానికులు పి.నూకరాజు, పైడమ్మ, కనకమ్మ తెలిపారు.

# క్రీడలపట్ల అవగాహన పెంపొందించాలి

## వైకాపా ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త చంద్రమౌళి




మాధవధార: విశాఖపట్నం జిల్లా బాల్ బ్యాట్‌మింటన్ అసోషియేసన్ అద్వర్యంలో మాధవధారలో గల మౌళి క్యాజిల్స్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త సనపల చంద్రమౌళి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్ధులను గుర్తించి క్రీడల పట్ల అవగహన పెంచి వారి అభివృద్ధికి సంఘం కృషి చేయ్యాలని కోరారు. తమ సహయ సహకారాలు క్రీడకారులు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

సంఘం అధ్యక్షుడు ఆర్.వెంకటరావు మాట్లాడుతూ గ్రామిణ ప్రాంతంలో తమ సంస్థ ద్వారా క్రీడల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 2018 - 2020 నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అర్.వెంకటరావు, కార్యదర్శిగా సిహెచ్. వెంకటరావు, కోశాధికారి ఎంవి.మాణిక్యాలు, ఉపాధ్యాక్షులు ఎవివి.ప్రసాద్, సహయ కార్యదర్శి పి.రంగారావు, పి.శంకరావు, కె. అప్పారావు, జి.రామకృష్ణ, ఎస్‌పి.స్వామి ఎన్నుకోవడం జరిగింది.

# త్రిడి ప్రింటింగ్‌తో ఉత్పాదక రంగానికి కొత్త రూపు

## గీతం వర్క్‌షాప్‌లో నిపుణుల వెల్లడి




సాగర్‌నగర్: వస్తు తయారీ రంగంలో ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఇటీవలి కాలంలో ప్రాధాన్యతను సంతరించుకున్న త్రిడి ప్రింటింగ్ టెక్నాలజీ సహాయంతో ఉత్పాదక రంగం కొత్త రూపు సంతరించుకుంటోదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన వర్క్‌షాప్‌లో నిపుణులు వెల్లడించారు. వర్క్‌షాప్‌నకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎలెక్ట్రోఆప్టికల్ సిస్టమ్స్ సంస్థ సీనయర్ ఇంజనీర్ జి.ఎల్.సుదాకర్ మాట్లాడుతూ ప్రారంభంలో ఆటోమొబైల్ రంగానికి పరిమితమైన త్రీడి ప్రింటింగ్ నేడు వైద్య రంగంలో, అంతరిక్ష ప్రయోగాలలో సైతం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మానవ కణాల సహాయంతో త్రీడి ప్రింటింగ్‌లో కృత్రిమ అవయవాలను సృష్టించే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. పారిశ్రామిక రంగంలో త్రిడి ప్రింటింగ్ ద్వారా కొత్త పరిశోధనలతో పాటు ఉత్పత్తుల నాణ్యత పెరుగుతుందన్నారు.

త్రిడి ప్రింటింగ్‌ను కెరీర్‌గా ఎంచుకొనేవారికి గల ఆవకాశాలు వివరించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ 3డి ప్రింటింగ్ లో వస్తున్న మార్పులు, సవాళ్ళు, రివర్స్ ఇంజనీరింగ్ తదతర ఆంశాల పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధిపతి ప్రొఫెసర్ ఎమ్.అర్. ఎస్ సత్యానారాయణ మాట్లాడుతూ త్రీడి ప్రింటింగ్ మూడవ పారిశ్రామిక విప్లవంగా అభివర్ణించారు. అవయవదానానికి అవరోధాలు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో త్రీడి ప్రింటింగ్ ద్వారా కృత్రిమ అవయవాలను తయారు చేయటం వైద్య రంగానికి ఊపిరి ఊదుతోందన్నారు.గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో త్రిడి ప్రింటింగ్ ప్రయోగశాల నెలకొల్పమన్నారు.

# అనిశా వలలో శ్రీకాకుళం డీఈఈ శ్రీనివాసుడు





విశాఖపట్నం : ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆర్.పి. ఠాకూర్ ఆదేశాల మేరకు ఏసీబీ విశాఖ శాఖకు చెందిన డిఎస్పీ కింజరాపు రామకృష్ణప్రసాద్ శ్రీకాకుళంలో గల మునిసిపల్ శాఖలో పని చేస్తున్న గొట్టిముక్కల శ్రీనివాస్ ఇంటిపై సోదాలు, మెరుపు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న సమాచారం మేరకు ఈ సోదాలు చేశారు. 10 చోట్ల ఏకకాలంలో దాడులు చేయగా నగరంలో సీతమ్మధారలో గల అపార్ట్‌మెంటులో ఫ్లాట్, రూ. 12.50 లక్షల నగదు, 150 గ్రాముల బంగారం, లెక్కకు మించి వెండివస్తువులు , 32 ఎకరాల వ్యవసాయ భూమి, రెండు బ్యాంకు లాకర్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అన్నిటి విలువ సుమాలు 20 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇంకా సోదాలు జరగవలసిఉంది.

# గీతం న్యాయ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

- గీతం స్కూల్ ఆఫ్ లా ప్రత్యేకతలు
- 'గీతం కళాశాల ప్రొఫెసర్లు

సాగర్‌నగర్: న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది.

గీతం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల స్కూల్ ఆఫ్ లా 2018-19 విద్యా సంవత్సరానికి న్యాయ విద్యా కోర్సులకు అడ్మిషన్లను నిర్వహిస్తోంది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) అనుమతితో నిర్వహిస్తున్న న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశానికి వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్ఎల్‌బి (ఆనర్స్) కోర్సును, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తో కలసిన ఎల్ఎల్‌బి ఆనర్స్ కోర్సును, మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సును, రెండేళ్ల ఎల్ఎల్ఎమ్ (ఐపిఆర్ & ఎడిఆర్) కోర్సును నిర్వహిస్తున్నారు. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2018) లేదా లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ (ఎల్‌శాట్-2018) లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పై కోర్సులలో నేరుగా ప్రవేశాలు కల్పిస్తామని స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ తెలిపారు.

గీతం స్కూల్ ఆఫ్ లా ప్రత్యేకతలు:

న్యాయ విద్యా కోర్సులలో ప్రత్యేక అంశంగా డ్రాఫ్టింగ్, ప్లీడింగ్, కన్వెన్సింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ లా గౌరవ ప్రొఫెసర్లుగా దేశంలోని ప్రముఖ న్యాయ కోవిదులు వ్యవహరిస్తున్నారని వారితో త్వరలో ప్రత్యేక న్యాయ అంశాలపై ప్రసంగాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. న్యాయ విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కోటి రూపాయలతో గ్రంధ సముదాయాన్ని ఏర్పాటు చేశామని అలాగే ప్రత్యేక మూట్ కోర్టు హాల్‌ను నిర్మించామని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాలకు చెందిన వంద మందికి పైగా విద్యార్థులు గీతం స్కూల్ ఆఫ్ లా లో న్యాయ విద్యను అభ్యసిస్తున్నారని డైరక్టర్ తెలిపారు.

గీతం స్కూల్ ఆఫ్ లా లో ప్రవేశం పొందగోరే వారు వివరాలకు గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించవచ్చునన్నారు.